

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక


17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 300 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, ఫిబ్రవరి, 3, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్...!

**పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపైనా జారీ**
**తప్పుడు ప్రకటనల కేసులో కోర్టు ఆదేశాలు**
**ఈ నెల 15న మరోసారి కేసు విచారించనున్న కేరళ కోర్టు**



ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ పైనా వారెంట్ ఇష్యూ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి కేరళ డ్రగ్ ఇన్ స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రాందేవ్ కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. అయితే, శనివారం జరిగిన విచారణకు వారిద్దరూ హాజరుకాలేదు. దీంతో వారిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసును ఫిబ్రవరి 15న విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది.

## అండర్-19 మహిళల జట్టుకు సీఎం రేవంత్ అభినందనలు..

**హైదరాబాద్,ఫిబ్రవరి,2,తెలంగాణ పత్రిక :** వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.ఫైనల్ మ్యాచ్ లో అద్భుత మైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషని ప్రత్యేకంగా ప్రశంసించారు. గొంగడి త్రిష లాంటి క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.



## 5న తెలంగాణ అసెంబ్లీ.. ప్రత్యేక సమావేశం

మంత్రి వర్గ ఉపసంఘానికి అందనున్న కుల గణన నివేదిక
కుల గణన నివేదికకు ఆమోదం తెలపనున్న మంత్రి వర్గం
కుల గణన నివేదికను అసెంబ్లీ ముందుకు తీసుకొస్తామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి,2,తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 5వ తేదీన జరగనుంది. ఈ సమావేశంలో కులగణన,ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించనున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ప్రభుత్వం కుల గణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.కుల గణనపై కేబినెట్ సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డిమా ట్లాడుతూ, కులగణన నివేదిక రేపు మంత్రి వర్గ ఉపసంఘానికి అందుతుందని తెలిపారు.

## సుక్కేసి చక్రం తిప్పితే.. అంతే..

- డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు వేగవంతం - గతేడాది రాష్ట్రవ్యాప్తంగా 16,904
- ప్రస్తుతం 2,412 లైసెన్స్‌లు ఆర్టీఏ పరిశీలనలో..

**హైదరాబాద్, ఫిబ్రవరి,2, తెలంగాణ పత్రిక :** 'మద్యం మత్తులో డ్రైవింగ్‌పై నియంత్రణ కోల్పోయి ఇతరుల ప్రాణాలను బలితీసుకుంటున్నారు. కేసు నమోదుతోపాటు డ్రైవర్ల లైసెన్స్‌లు రద్దు చేసేందుకు అధికార యంత్రాంగం పరిశీలిస్తున్నది. ప్రస్తుతం ఆర్టీఏ అధికారుల ముందు 2,412 లైసెన్సుల రద్దు పరిశీలనకు ఉండడం విశేషం. ఇందులో మందుబాబులే అధికంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా 16,904 లైసెన్స్‌లు రద్దయ్యాయి.' వాహనదారుల నిర్లక్ష్యంపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై డ్రైవింగ్ లైసెన్స్ రద్దును ప్రయోగిస్తున్నారు.
మద్యంతాగి వాహనాలు నడిపే వారిపై, ట్రాఫిక్, రవాణా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. తొలుత జరిమానాలతో సరిపెడుతూనే, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్స్‌లనూ రద్దు చేస్తున్నారు. ట్రాఫిక్



పోలీసుల నుంచి వచ్చే లైసెన్సుల రద్దు ప్రక్రియను వేగవంతం చేసి ఉల్లం ఘునులను బెంబేలెత్తిస్తున్నారు. లైసెన్స్‌ను సస్పెండ్ చేసేందుకు కేసులను రెండు కేటగిరీలుగా విభజించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన కేసులను మొదటి కేటగిరీగా,నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు చోటు చేసుకుం టున్న వాటిని రెండో కేటగిరీగా వర్గీకరించి కేసులు నమోదు చేస్తున్నారు. వీటితోపాటు రోడ్డు ప్రమాదాల నివారణపై శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేసే ప్రక్రియపైనా కసరత్తు చేస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన సునీతా విలియమ్స్

అంతరిక్షంలో అత్యంత కాలం ఉన్న మహిళగా రికార్డు



వాషింగ్టన్: సునీతా విలియమ్స్ అంతరిక్షంలో అత్యధిక కాలం నడిచిన మహిళగా రికార్డును సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వెలుపల మళ్ళీనడవడం ద్వారా సునీత ఈ చారిత్రాత్మక ఘనతను సాధించింది. సునీతతోపాటు సహచరురాలు యూజీన్ బుచ్ విల్మోర్ కూడా నడకలో పాల్గొన్నారు. ఇది సునీతా విలియమ్స్ తొమ్మిదవ అంతరిక్ష నడక. స్టార్‌లైనర్‌లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న ఏడు నెలల తర్వాత ఇది రెండవ నడక. సునీత 62 గంటల ఆరు నిమిషాలు అంతరిక్షంలో గడిపింది. దీనితో, సునీత నాసాకు చెందిన పెగ్గీ విన్‌స్టన్ రికార్డును అధిగమించింది. పెగ్గీ పది అంతరిక్ష నడకలలో మొత్తం 60 గంటల 21 నిమిషాలు గడిపింది. భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 6.30 గంటలకు సునీత, దాదాపు ఆరున్నర గంటలు గడిపే అవకాశం ఉంది. నిర్వహణ కోసం, అంతరిక్షంలో సూక్ష్మజీవులు ఎలా జీవిస్తాయనే అధ్యయనంలో భాగంగా వారిద్దరూ అంతరిక్ష కేంద్రం నుండి బయటకు వచ్చారు.

## ద్విముఖ పోరుగా ఢిల్లీ ఎన్నికలు




న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వామ్యపక్షాలైన సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీ కి మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు ముస్లిం ఓటర్లలో పట్టున్న 'ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్' అధినేత మౌలానా బద్రుద్దీన్ అజ్మల్ కూడా కాంగ్రెస్‌ను కాదని ఆప్ వైపు నిలిచారు.
లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలని, ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికే మిత్రపక్షాల్లో ఒక్కొక్క పార్టీ కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతు ప్రకటిస్తుండగా.. మైనారిటీ ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అజ్మల్ ప్రకటన మరొక శరాఘాతంగా మారింది. దేశంలో పరిస్థితులు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సెక్యులర్ ఓట్లను విభజించవద్దని అజ్మల్ వారించారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ తో పాటు గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఉంది. పూర్తిగా పట్టణ ప్రాంత ఓటర్లు ఢిల్లీలో ఒకప్పుడు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది.
ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో దేశవ్యాప్తంగా కొంత పుంజుకున్న కాంగ్రెస్.. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనైనా గెలుపొంది, తన పూర్వవైభవాన్ని చాటుకోవాలని తహతహలాడింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలుపు కోసం శ్రమిస్తోంది. కాంగ్రెస్ ప్రయత్నాలతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముక్కోణపు పోటీగా మారాయి.

## పట్టా మార్చుకుండ్రు... ప్రాణం తీస్తామంటుండ్రూ..!

- ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసుకుని పట్టా మార్పిడి..!?
- ఎందుకు మార్చుకున్నారని అడిగితే ప్రాణం తీస్తామని బెదిరింపులు..!
- అధికారుల చర్యలు శూన్యం..?
- రెండు దశాబ్దాలు గడిచినా పరిష్కారం కానీ పట్టా మార్పిడి...!




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక):**

**మా యొక్క సొంత భూమి యొక్క పట్టను కొందరు వ్యక్తులు ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసుకుని పట్టా మార్పిడి చేయించుకున్నారు... ఎందుకు మార్చుకున్నారని అడిగితే ప్రాణం తీస్తామని బెదిరిస్తున్నారంటూ సిద్దిపేటకు చెందిన బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పట్టాలు మార్చిన అధికారులు ఎవరో.. మార్చుకున్న వారు ఎలా మార్చుకున్నారు అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టాల్సిన అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం గమనార్హం... రెండు దశాబ్దాలు గడిచి మూడవ దశాబ్దంలో కూడా పరిష్కారం కానీ పట్టా మార్పిడిపై**
**తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...**

సిద్దిపేట పట్టణానికి చెందిన భాదితుడు ఎక్కలదేవి లింగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట అర్బన్ సర్వేనెంబర్ 185 /అ విస్తీర్ణం 1.20 గుంటల తమ సొంత పట్టా భూమిపై కొందరు వ్యక్తులు డబ్బు పలుకుబడితో ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసుకొని మా సొంత పట్టా భూమిని అక్రమించాలన్న ఉద్దేశంతో కొందరి అధికారులతో కుమ్మక్కై లంచాలు ఇచ్చి మరి అన్యాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారని వన్ టౌన్ సిఐకి అన్నీ ఆధారాలు ఇచ్చి మరి కంపైంట్ చేయగా 2024అక్టోబర్18న ఉదయం అక్రమంగా పట్టా మార్పిడి చేయించుకున్న జేజే ఐలయ్యను పిలిచి తన డాక్యుమెంట్లు పరిశీలించి లింక్ డాక్యుమెంట్లను చూపించమనగా లింక్ డాక్యుమెంట్లు లేకపోవడంతో జేజే ఐలయ్య లింక్ డాక్యుమెంట్లు లేనప్పటికి..తాము అన్ని ఆధారాలు ఇచ్చినప్ప టికీ... సిద్దిపేట అర్బన్ ఎమ్మార్వో వద్దకు వెళ్లిఈఅన్ని డాక్యుమెంట్లు ఫేక్అని రాపిం చుకరమని చెబుతున్నందుననాకు న్యాయంచేయాలని కోరుతూ అధికారులను ఆశ్రయించి ఆఫీసులో చుట్టూ ప్రదక్షిణాలు చేసినా ఫలితం దక్కలేదని బోదున గోడు వెల్లడించారు.

## మాఘ మాసం సందర్భంగా పెద్ద పోచమ్మకు చలి బోనాలు...





జగిత్యాల ఫిబ్రవరి 2(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణంలోని పెద్ద పోచమ్మ దేవాలయం లో ఆదివారం సెలవు రోజు కావడం తో మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి ఇండ్లలో బెల్లం అన్నం పండుకొని ఆముదాకులలో పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ముక్కలు చెల్లించుకున్నారు. ఈ ఆలయం కాకతీయ కాలంనాటి గ్రామ దేవత అయిన పెద్ద పోచమ్మ తల్లి మాఘ అమావాస్య పురస్కరించుకొని చలి బోనాలు వండి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ పూజారి పోచయ్య తెలిపారు.

## శాంతియుత ఎన్నికలకు సహకరించాలి.. ఎస్సై రమేష్ బాబు



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 2: మండలంలోని చిన్ననాగారంలో నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక సంస్థల ఎలక్షన్లు, సైబర్ క్రైమ్స్,మారకద్రవ్యాల పైన గ్రామస్తులకు ఆదివారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రజలకు పలు సూచనలు ఇస్తూ..త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా జరిగే విధంగా సహకరించాలన్నారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా ఏమాత్రం అనుమానం వచ్చినా 1930 ఫోన్ నెం.కు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. అపరిచితుల ఫోన్ లిఫ్ట్ చేయొద్దని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి మారక ద్రవ్యాలకు అలవాటు పడొద్దని,తమ పిల్లలపై ఒకన్నేసి ఉంచాలని చెప్పారు. అక్రమ రవాణాకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాకయ్య, పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ఖమ్మం బ్రాంచ్ లో సత్కారం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2): కేర్ హెల్త్ ఇన్సూరెన్సులో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మైలవరపు శ్రీకాంత్ మాట్లాడుతూ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి బాగా కష్టపడుతూ అతి తక్కువ టైంలో ఎక్కువ పాలసీలు చేస్తూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. దరిపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేర్ కంపెనీలో అనేక రకాల పాలసీలు ఉన్నాయని ఇప్పుడు ఇన్ స్టాంట్ కవరేజితో బిపి ,షుగర్, ఆస్తమా కొలెస్ట్రాల్ ,మరియు థైరాయిడ్ ఉన్న వారికి కూడా పాలసీ ఇస్తున్నామని హార్ట్ స్టంట్ వేసిన వారు కూడా కేర్ కంపెనీలో కేర్ హార్ట్ పాలసీ తీసుకోవచ్చు అని తెలియజేసినారు. మరియు ప్రభుత్వ ఉద్యోగులు సాఫ్ట్వేర్ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగులు వేరే కంపెనీలో పాలసీ తీసుకున్న కూడా మా కంపెనీలో టాప్ అప్ కింద తక్కువ ప్రీమియం తో కోటి రూపాయలు వరకు పాలసీ కూడా కోవచ్చును అని తెలియజేసినారు. రీజినల్ మేనేజర్ రఘు ప్రత్యేకంగా ఫోన్ చేసి ప్రవీణ్ కుమార్ రెడ్డిని అభినందించారు. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేర్ కంపెనీలో కేర్ సుప్రీమ్ పాలసీ తక్కువ ప్రీమియంతో అపరిమిత రీఛార్జ్ పాలసీ ని మార్కెట్లోకి తీసుకొచ్చారు అని మరియు దరిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారి సలహాలు సూచనలు పాటిస్తూ ఎక్కువ పాలసీలుతో ప్రీమియం పరం గా కూడా ముందుకు వెళ్తున్నాను అని ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరియు కేర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరపు శ్రీకాంత్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ,దరిపల్లి చంద్రశేఖర్ బ్రాంచ్ మెయిన్ డైరెక్ట్, దిగుంట్ల వెంకటేశ్వర్లు జూనియర్ సేల్స్ ఆఫీసర్, కంపెనీ ట్రైనర్ సుధీర్ కుమార్ మరి కొంతమంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఇచ్చిన

# హామీలను అమలు చేయాలి!!

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్

## జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ!!



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 03:సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇచ్చి 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు హామీలను అమలు చేయకపోవడం శోచనీయమని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు విమర్శించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆర్ గ్యారంటీల అమలు చేయాలని కాంగ్రెస్ సర్కార్ను నిలదీయడానికి ఫిబ్రవరి 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గతంలో ఉన్న రైతుబంధును రైతు భరోసాగా 15000 చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు రైతు భరోసాను అందించకపోవడం రైతుల నట్టేటను ముంచడమేనని అన్నారు వ్యవసాయ కూలీలకు కూడా చెల్లిస్తామని చెప్పి హామీలు అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయకుండా లబ్ధిదారులను ఎంపిక చేయకుండా గ్రామ సభలలో నామమాత్రంగా లబ్ధిదారుల అర్జీలను వెల్లడించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు పేదవాడికి వైద్యం ఆరోగ్యం రాజీవ్ ఉచిత వైద్యం అని చెప్పిన అమలులో ప్రారంభించలేదు

మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు చెల్లించ కపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. నేడు ప్రజాసామిక తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారుల పైన నేటికీ రేవంత్ సర్కార్ ధమన కాండ కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు కావున ఆరు గ్యారెంటీ లా అమలు కోసం ప్రజాస్వామ్య పాలన కోసం రేవంత్ సర్కార్లు నిరదీయడానికి ఫిబ్రవరి 20నచలో హైదరాబాద్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నిర్వహి స్తుందని దీనికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు మామిడాల బాల మల్లేష్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య,పైసా రామదాస్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ నాయకులు మామిడాల మహేష్ ,మధు పి వై ఎల్ నాయకులు కోలా క్రాంతి వడ్లకొండ నవీన్ యాదగిరి పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడిన ఖమ్మం

# పెయింటింగ్ అసోసియేషన్ కమిటీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2):–ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం సీక్వెల్ క్లబ్ ఎదురుగా పార నాగేశ్వరరావు గార్డెన్ లో %జ.×.ు.ఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం. శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటైన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు: గా %జ్.%. గిరి అధ్యక్షులు: గా దాదె. రామారావు ప్రధాన కార్యదర్శి:గా కొర్లపాటి. శ్రీనివాస్ ఉపాధ్యక్షులు: గా పాకలపాటి. రాము సహాయ కార్యదర్శి: గా గడదాసు: గోపీనాథ్ కోశాధికారి: గా యడ్ల. లక్ష్మణ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమము జరిగింది. ఈకార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని కొన్ని అంశాలను డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క పెయింటర్ కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆరు (6)పథకాలు అమలు చేయాలని కోరారు కార్మిక శాఖలోని సంక్షేమ పథకాల నిధులు త్వరగా విడుదల చేయాలి. భవన నిర్మాణ రంగంలోని అన్ని యూనియన్ల వారికి సమూహ భవనాలు నిర్మించాలి. కార్మిక శాఖలోని భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ పథకాలకు, వయోపరిమితి 60 సంవత్సరాల వరకు వర్తించాలి. పెయింటర్ కార్మికులకు వృత్తి కి సంబంధించిన ఎక్విప్మెంట్స్ (పని ముట్లు) ప్రభుత్వం నుంచి సహాయం చేయగలరు. భవన నిర్మాణ కార్మిక శాఖలో ప్రతి ఒక్క కార్మికునికి 60 సంవత్సరాల తరువాత కార్మిక పింఛను ఇవ్వాలి. ఈ కార్య క్రమంలో గాంధీ చౌక్ అడ్డా యూనియన్ అద్యక్షులు. పావురాల. నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి. జంగం. నగేష్ మరియూ కార్పెంటర్ అసోసియేషన్ ప్రెసిడెంటు. వీరబ్రహ్మం ఉపాధ్యక్షులు. పాలడుగు. నగేష్ ,సభ్యులకు,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమాన్ని విజయ వంతం చేసిన ప్రతి ఒక్క పెయింటర్ మేస్త్రీ సోదరులకు పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియ జేస్తున్నము.

# చల్లని దీవెనలు ఇవ్వాలని చలి బోనాలు





మల్లాపూర్: ఫిబ్రవరి 2 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉదయం పూట భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోచమ్మ తల్లిని పూజించారు. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో జరుపుకునే చలి బోనాలు ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంటాయి.

దీనిలో ఒక రోజు ముందే బోనం వండుకొని మళ్ళీ పొద్దున్నే లేచి పిల్లాపాపలతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి వండిన బోనాన్ని సమర్పించుకొని, పాడి పశువులు చల్లగా ఉండాలని, పిల్లలకి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదు అని, ఎలాంటి దుష్టశక్తులు తమ దరికి చేరకూడదనీ, బెల్లంమన్నం కళ్ళు సాకతో దర్శించుకుంటారు. పోచమ్మ తల్లి బండారి నోట్లో వేసుకోవడం ప్రత్యేకత. ఏమి రోగాలు ఉన్నా కూడా పోతాయని ప్రతితి. తెల్లవారక ముందే పిల్ల పాపలతో ఊరి చివర్లో ఉన్న గ్రామాన్ని కాపాడుతున్న గ్రామ దేవత అయినా పోచమ్మ తల్లిని దర్శించుకోవడం వల్ల ఎలాంటి ఆపదలు తమ గ్రామాల్లోకి రావాలని నమ్ముతారు. చివర్లో తూర్పు వైపు చూపిస్తూ కోతులు వస్తున్నాయి అని పిల్లలకు చెప్పడం ఒక రకమైన మంచి శుభ సూచకమని భావిస్తారు.

## పైరవి పెట్టు.. పత్రం పట్టు... -అందని ద్రాక్షగా సదరం శిబిరం.

గుండాల, తెలంగాణ పత్రిక: ప్రమాదవశత్తు, పుట్టుకతో శారీరక మానసిక ఆయా రకాల వారిని వికలాంగులుగా నిర్ధారించేందుకు మీసేవ కేంద్రాల్లో వైద్య పరీక్షల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారికి కేటాయించబడిన సదరు తేదీల్లో జిల్లా ఆస్పత్రుల్లో కేటగిరీల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి అంగవైకల్య శాతాన్ని నిర్ధారించి సదరం ధ్రువపత్రం జారీ చేస్తారు వైద్యులు. కానీ అందుకు మరో రీతిగా ఎవరికి వారే యమునా తీరే తమకేం పట్టదు అన్నట్టుగా జిల్లా కేంద్రం ఆసుపత్రిలో ఆయా వైద్య నిర్ధారణ అధికారులు వ్యవహరిస్తున్నారని అర్హులకు అందని ద్రాక్షగా సదరం శిబిరంమారిందని వికలాంగుల వైద్య నిర్ధారణ పత్రం రావాలంటే మధ్యవర్తుల పెత్తనం ఎక్కువే అంటూ ఆ నోట ఈ నోట గుసగుసలు గుప్పుమంటున్నాయని చెప్పకనే చెప్పొచ్చు అంటూ అర్హులను పూర్తి స్థాయిలో గుర్తించలేకపోతున్నారని సదరం శిబిరానికి హాజరైన వారందరు వాపోతున్నారు .




## వారసంతలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం-ప్రశంసించిన ప్రజలు



జగిత్యాల ఫిబ్రవరి 2(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి)బీరాయికల్ పట్టణంలోని వారసంతలో గత కొన్నేళ్లుగా ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్య,పట్టణ ఎస్ఐ సుధీర్ రావు చొరవతో పరిష్కారం అయ్యింది. భారీవాహనాలు, ఫోర్ వీలర్ వాహనాలు వారసంతగుండా వెళ్లకుండా, భారీకేడ్లను ఏర్పాటు చేశారు. అలాగే వారసంతలో తోపుడు బండ్లు నడిరోడ్డు మీదికి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, మరియు నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టే వారి వివరాలను కానిస్టేబుళ్లు సేకరించి, వార సంతకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలిగించద్దని వారికి తెలిపారు. నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టినట్లయితే,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ఎస్ఐ ని మరియు కానిస్టేబుళ్లను ప్రజలు ప్రశంసించారు.

## రేగుంట లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, ద్వజస్థంభ పునఃప్రతిష్ట



మల్లాపూర్ ఫిబ్రవరి 2 2025 (తెలంగాణ పత్రిక):రేగుంట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది బైరినేని ప్రదీప్ రావ్–కవిత పుణ్య దంపతుల ఆధ్వర్యంలో వారి కుమార్తె చిరంజీవి అమృత (చిన్మయి) సంకల్పంతో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, ద్వజస్థంభ పునఃప్రతిష్ట, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ దివ్య మూర్థుల మకర తోరణాల ప్రతిష్ట నిర్వహించారు. ద్వజస్థంభ పునః ప్రతిష్టా కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు స్థాపిత దేవత హెూమాలు సర్వతో భద్ర మండలి మూల మంత్రం హావనాలు ద్వజ స్థంభ ఘరుడా మూల మంత్ర హవాణాలు మహా స్నాపనం శిఖరాభిషేఖం ధాన్యది వాసం పుష్ప ఫల హిరణ్య శ్రయాది వాస తదితర పూజ కార్యక్రమాలు ధర్మపురి వేద పండితులచే నిర్వహించారు ఈ కార్యక్రమంలో..గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02:డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్‌లోని హరిహర క్షేత్ర వెంకటేశ్వరస్వామి ఉత్సవాల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మానం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02:జె సి ఐ అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సేనేటర్ జిల్కర్ విజయానంద్ ను ఈరోజు వారి నివాసంలో జె సి ఐ స్ఫూర్తి క్లబ్ అధ్యక్షులు వజ్జ నవనీత, మాజీ అధ్యక్షులు మరియు జోన్ అధికారి వజ్జా మహేందర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ అధికారి నయన్ పాల్గొన్నారు. విజయనంద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సర్కారు దవాఖానల్లో మందుల్లేవ్ !

కరీంనగర్ జీజీహెచ్‌లో అయితే కనీసం నొప్పి ఆయింట్‌మెంట్, గాయాలను క్లీన్ చేసే ఆయిల్.. ఇలా చిన్న చిన్న మందులు లేకపోవడంతో బయటి నుంచి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉన్నది. ఇక కొన్ని టెస్ట్‌లు సైతం ప్రైవేట్‌లో చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో నిరుపేదలపై భారం పడుతుండగా, సర్కారు తీరు విమర్శలకు తావిస్తున్నది. కరీంనగర్, : ప్రభుత్వ దవాఖానల్లో మందుల కొరత కనిపిస్తున్నది. అన్ని రకాల మెడిసిన్ అందుబాటులో ఉందని వైద్య, ఆరోగ్య శాఖ చెబుతున్నా.. ప్రత్యక్షంగా పరిశీలిస్తే మాత్రం అందుకు భిన్నంగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని దవాఖానలకు వస్తున్న రోగులే స్పష్టం చేస్తున్నారు. సర్కారు వైద్యశాలల పనితీరు గతానికి ఇప్పటికి చాలా మారిపోయిందని చెబుతున్నారు. అనారోగ్యంతో వస్తే పట్టించుకునే సిబ్బంది లేరని, కనీసం వీల్ చైర్స్, స్ట్రెచ్చర్స్ అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు. అరగంట, గంట నిలబడితేగాని వీల్‌చైర్ దొరకడం లేదని, చైర్ దొరికితే వైద్యుల వద్దకు, టెస్టుల కోసం తామే తీసుకెళ్లాల్సి వస్తున్నదని రోగుల బంధువులు వాపోతున్నారు.

# సంపాదకీయం

## రష్యా ఒంటరి కాదు-'బ్రిక్స్' సందేశం

ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దానిఅనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారంభమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందు కొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జీ7 కూటమికి ఇవి సవాలు విసురుతున్నాయి. దీనర్ధం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమిం చటం, దురాక్రమణదారు లకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. పలుచోట్ల హింసా కాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావిం చకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్యామాయంగా మరోకరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగ్నమైంది. అంతర్జాతీ య బ్యాంకి ంగ్, విత్త,ద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదల ను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద- ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 2047 నాటికీ వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం, పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా,అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో 12.75 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. పరిశ్రమల అభివృద్ధి సూక్ష్మ, చిన్న తరహా, పరిశ్రమల ధ్వరా మహిళ సాధికారాతకు ప్రస్తుతంకోటికి పైగా ఎం.ఎస్.ఎం.ఇ ల ధ్వరా 7.5 కోట్ల మందికి పైగ ఉపాధి పొందుతున్నారు, వచ్చే ఐదు ఏళ్లలో 1.5 లక్షల కోట్లకు పైగ రుణ సహాయం అందనుంది.సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల పరిమితి ఐదు కోట్ల నుండి పది కోట్లకు పెంచడం జరిగిందన్నారు, స్టార్టప్ లకు పది కోట్ల నుండి ఇరవై కోట్లకు పరిమితి పెంచడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల ధ్వరా తక్కువ వడ్డీకె ఇచ్చే రుణ సదుపాయం 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ధ్వరా 7.7 కోట్ల రైతులకు లబ్ది చేకూరానున్నట్లు తెలిపారు.పత్తి ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటుతో పాటు చిరు ధాన్యల స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. విద్య,వైద్యం పై ఫోకస్ ప్రభుత్వ పాఠశాలలో 50 వేల అటల్ లాబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు విద్య రుణాలు తీసుకున్న వారికీ 10 లక్షల వరకు టి సి ఎస్ (టాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్) ను తొలగించిందన్నారు.వైద్య రంగంలో రాబోయే 5 ఏళ్లలో 75 వేల మెడికల్ సీట్ల అందుబాటులో తీసుకొస్తాం అన్నారు, దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటుకు కేంద్రం పునుకుందన్నారు. చేతివృత్తుల రంగాలకు చేయూత బొమ్మల తయారీ రంగాన్ని ప్రోత్సాహిస్తూ నైపుణ్యం కలిగిన బొమ్మల తయారీ పెంపోందిస్తూ ప్రపంచంలో అతిపెద్ద బొమ్మల తయారీ దేశాంగా తయారు చేసే లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు, చెప్పుల తయారీకి సంబంధించి యంత్రాలు, తోళ్ల రహిత చెప్పుల తయారీకి చర్యలు తీసుకోవడం ధ్వారా 22 లక్షల మంది ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఒక కోటి గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా వర్తించేల పథ కం తీసుకురావడం జరిగిందన్నారు, అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాలకు లక్షన్నర కోట్లు వడ్డీ రహిత రుణాలు అందించనున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొని వారు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజల గుండెల్లో నిలిచిపోయేల ఉందన్నారు అది జిర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విషం చీమ్మతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి కమీషన్లకు ఎగపడి దోచుకుంటున్నారని మండిపడ్డారు, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇస్తది కాని దోచుకోవడానికి, దాచుకోవడానికి నిధులు ఇవ్వదు అని ఏద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు నాగరాజు, బీజేపీ నాయకులు మల్లేష్ గుప్తా, నాయకులు ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో జిల్లాలో వామపక్షాలు కలిసి పని చేస్తాం

### గోద శ్రీరాములు(సిపిఐ జిల్లా కార్యదర్శి),ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 02:భవిష్యత్తులో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా వామపక్షాలు కలిసి పనిచేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారు అభినందనలు తెలపడం కోసం జిల్లా కార్యాలయం విచ్చేసి అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం వామపక్ష పార్టీలు ఒకే తాటి మీదికి వచ్చి ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తామని కలిసి పని చేస్తామని వారు అన్నారు, అదేవిధంగా రానున్న గ్రామపంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసే ఎక్కువ స్థానాలు గెలవడం కోసం కృషి చేయాలని వామపక్షాల కలయిక ప్రజా ఉద్యమాలకు పెద్దపీట వేస్తుందని వారు అన్నారు.అదే విధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంకా పెండింగ్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ముఖ్యంగా చిన్న నీటి ప్రాజెక్టులు,మూసి ప్రక్షాళన, గోదావరి జలాల సాధన,అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటి కోసం వామపక్ష పార్టీలు కలిసికట్టుగా ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా ప్రజాబలం పెరుగుతుందని వారు అన్నారు. వీరితోపాటు సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేషాల అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పందు,జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, లావుడియా రాజు,బోడ భాగ్య, చెన్న రాజేష్ ఈర్లపల్లి ముత్యాలు, వల్లబుదాసు రాంబాబు,రియాజ్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి

### ఈనెల 9న వేములవాడలో మహాసభ



వేములవాడ, ఫిబ్రవరి02 (తెలంగాణ పత్రిక):తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యు జే హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, బుర్ర సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, శ్రీకాంత్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్,నాగరాజు, గంగాధర్, హరీష్ ,షోయబ్, శ్యామ్ ,లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసిన భారత రాష్ట్ర సమితి కంచర్ల రవి గౌడ్




సిరిసిల్ల, ఫిబ్రవరి 02,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రూ.4,600 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను,

వారి తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యాలను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% విద్యార్థులకు చదువుపై ఆసక్తి లేకుండా చేస్తున్నారు కళాశాల నుండి బయటకు వచ్చే విద్యార్థులు స్కాలర్షిప్ వచ్చేదాకా విద్యార్థులకు కాలేజీ యాజమాన్యంలు సర్టిఫికెట్ ఇవ్వక విద్యార్థులు పై చదువులు చదవక మధ్యలో ఆపేస్తున్నారు, కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థు లను అక్కున చేర్చుకోవాల్సింది పోయి వారి ఉన్నతవిద్యకు నిధులు కేటాయిం చకుండా ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని విద్యా ర్థుల సమస్యలపై కేటీఆర్ నాయకత్వం లో పోరాడుతమని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముగ్దాం అనిల్ గౌడ్,గాజుల మహేష్, శ్రీకాంత్, మల్యాల దేవరాజ, వసీం అక్రమ్, రాజు, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2): సత్తుపల్లి మండలం మరియు టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయ న పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

## మున్నూరుకాపు కల్యాణ మండపానికి భూమిపూజ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02:ఇందల్వాయిలో మున్నూరుకాపు కల్యాణ మండపానికి మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆదివారం భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో కల్యాణ మండపం పూర్తయితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుట్ట గంగాధర్, సాధు రవి, గంగాధర్, శ్రీనివాస్, గోపాల్, రాజన్న, గంగారాం, విఠల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02:కంటైనర్? మీద నుంచి వెళ్లడంతో ఒకరు మృతి చెందిన ఘటన ఇందల్వాయి మండలం చంద్రాయన్?పల్లి శివారులో ఆదివారం చోటు చేసుకుంది. మెదక్ జిల్లాకు చెందిన బత్తుల నాగరాజు (32) ఆదివారం ఉదయం తన బైక్?పై కామారెడ్డి వైపు నుంచి నిజామాబాద్? వెళ్తున్నాడు. అయితే చంద్రాయన్‌పల్లి వద్ద సర్వీస్ రోడ్డు పనులు జరుగుతుండడంతో రోడ్డు పక్కన మట్టి బ్యాగులు అడ్డంగా పెట్టారు. వాటిని ఢీకొని నాగరాజు కింద పడగా ఆయనపై నుంచి కంటైనర్? వెళ్లింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై మనోజ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## కేంద్ర బడ్జెట్ యువతకు ఉపాధి కనిపించలేదు

### గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 02:కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడ కనిపించలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.ఆదివారం స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో యువత ఉపాధి అనే అంశంపై ఎలాంటి బడ్జెట్ ప్రతిపాదన లేకపోవడం విడ్డూరమని మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా పేరుకే తప్ప వాటిని అభివృద్ధి చేయడంలో వాటికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి బడ్జెట్లో యువత ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తూ యువత పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ యువతను అభివృద్ధి పథంలో ముందుకు నడపకుండా వెనుకకు నెట్టే ప్రయత్నం కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు.వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె రియాజ్, జిల్లా నాయకులు ఎండి సాజిద్, ఎండి సోహెల్, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్. ఫిబ్రవరి 02 2025 (తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండలం మన తెలంగాణ రిపోర్టర్ మిడిదొడ్డి మల్లేష్ కూతురు ప్రణయ్ శ్రీ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, వీరితోపాటు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, ఎక్స్ ఎంపీపీ నల్ల రాజన్న, వనతడుపుల నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం రవీందర్, పెరుమండ్ల రాజేందర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లుగారి నర్సాగౌడ్ కు సన్మానం



తెలంగాణ పత్రిక గంభీరావుపేట ఫిబ్రవరి 2:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కు సన్మానం చేశారు నర్సా గౌడ్ సుదీర్ఘకాలంగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయస్థాయి నంది అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. మా అభాగ్యుల వృద్ధుల ఆశ్రమంలో నర్సాగౌడ్ కు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి తెలుగుదేశం మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్ మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ ఏఎంసీ డైరెక్టర్ కోట లింగం దోసల ఉపేంద్ర లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు

## లొంక వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం అందించిన న్యాయవాది



వేములవాడ ఫిబ్రవరి 02,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని లొంక వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వంగపల్లి ప్రశాంత్ 50,000 రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు, తెలియజేసారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక) కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడ్జెట్లో సామా న్యులను విస్మరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్ర మం లో సిఐటియు నాయకులు కోడం రమణ, ఎల్లారెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలిగా వెల్ముల స్వరూప

రాజన్న సిరిసిల్ల బ్యూరో ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక) మహిళా కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వేముల స్వరూప నియామకం అయినట్లు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా వెల్మాల స్వరూప తిరుపతి రెడ్డిలు సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలిగా నియామకం కాగా పట్టణ ప్రధాన కార్యదర్శిగా కోడం అరుణ లకు నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను కాముని వనిత కోరారు.



## దమ్మపేట మండలంలో పర్యటించిన

# మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జీ బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈరోజు అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మ పేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. 1 – సుధాపల్లి(గ్రామం)లో చెలికాని మోహన్ రావు పదవి విరమణ మహోత్సవంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి అక్కడ ఉన్న వారందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడపారు... 2 – మారప్పగూడెం(గ్రామం)లో పెనుబల్లి నాగేశ్వరరావు కుమారుడు నరసింహారావు వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. 3 – చెన్నువారిగూడెం(గ్రామం)లో కట్టం ఎర్రప్ప తండ్రి కట్టం రాముడు దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 4 – గండుగులపల్లి(గ్రామం)లో కూకలకుంట జగపతిరావు కోడలు కూకలకుంట సుధా రాణి దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,తుమ్మల లక్ష్మణ్



రావు,మొగిలి కృష్ణ,వాడే వీరస్వామి,బండారు సూరి నారాయణ,యలమంచి చంద్ర శేఖర్ రావు,రత్నాకర్ రావు, రెడ్డిమల్ల నాగయ్య,మాటూరి రాజ్ శేఖర్, శ్రీరాముల చక్రధర్ రావు, కోర్స వెంకటేష్,తుర్రం శ్రీను,గాంధీ, నాగేంద్ర, శ్రీను,రాజ్ శేఖర్,తదితరులు ఉన్నారు.

## హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటి

# ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రాజన్న సిరిసిల్ల బ్యూరో ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక) : హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మర మగ్గాల కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం జయప్రకాష్ నగర్ లో ఏర్పాటుచేశారు. శిబిరానికి హాజరైన సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు రాపెల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈరోజుల్లో బీపీ, షుగర్ లాంటి వ్యాధులు అందరికి వస్తున్నాయని అన్నారు. ప్రతి 3నెలలకు ఒక సారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కార్మికులకు సూచించారు.రైనే హాస్పిటల్ డాక్టర్ ఆలయ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల,మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లిఖార్జున్, ఆడేపు చంద్రకళ, వంతడ్పుల రాము, వేముల దామోదర్, గుర్రం శంకర్, అవధూత శ్రీహరి, చిందం సాయికుమార్, అభి, మాదాసు గంగారం హాస్పిటల్ స్టాఫ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండిచేయి

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక): 2025-26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఆ దిశగా బడ్జెట్లో కేటాయింపులు, కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టం లో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారని దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్ , ఎన్ ఆర్ హెచ్ ఎం, సర్వ శిక్ష అభియాన్ లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడా నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం లాంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్ లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టరు ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర బడ్జెట్ లో గిరిజనులకు

# తీవ్ర అన్యాయం: మాలోతు బాలు నాయక్

మఠంపల్లి,ఫిబ్రవరి 2( తెలంగాణ పత్రిక): పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఏన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ అన్నారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఉదరగొట్టిన కేంద్రం బిజెపి ప్రభుత్వం గిరిజనులకు మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని విమర్శించారు. 50, 65,345 కోట్ల బడ్జెట్ లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన ఏడు శాతం ప్రకారం గిరిజన 0సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 ఓట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13 వేల కోట్లు కేటాయించగా ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు బడా కాంట్రాక్టర్లు ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాలలో మాత్రం గణనీయమైన కేటాయింపు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం రెండు కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ



మెట్రిక్ స్కాలర్షిప్ లకు గతేడాది 440 కోట్లు కాగా ఏడాది 313 కోట్లు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించరన్నారు దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ధరాత్రి ఆబా జెన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యన్ పథకానికి గత ఏడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఏడాది ఏకంగా 2000 కోట్లు పెంచిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275 అధికరణ ద్వారా షెడ్యూల్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని దీనికి గ తేడాది 1541 కోట్లు కేటాయించగా ఏడాది ఒక రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్ లో ఆంధ్ర,తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేశారని విమర్శించారు.

# రైతుల రుణమాఫీ చేసేదాకా పోరాడుతాం..

## పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్ ఐఒబి చీఫ్ మేనేజర్ సంతోష్ కుమార్ కు వినతి

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 2: రైతుల రుణమాఫీ చేసేదాకా పోరాడుతామని పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యమో,బ్యాంకు టెక్నికల్ ప్రాబ్లమో ఏదైతే నేం..రుణమాఫీ చేయాల్సిందేన న్నారు.ఐఒబి చీఫ్ మేనేజర్ సంతోష్ కుమార్ ఆదివారం సీనియర్ మేనేజర్ వేణుగోపాల్ తో కలిసి లోన్ రికవరీ క్యాంప్ కోసం స్థానిక బ్రాంచ్ కు ఆదివారం వచ్చారు.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేసి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ అర్హత ఉన్న చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని,మాఫీ కోసం రైతులకు సహకరించాలని చీఫ్ మేనేజర్ ను వెంకన్న గౌడ్ తో పాటు నాయకులు కోరారు.వ్యవసాయ కార్పోరేషన్ దృష్టికి సైతం తీసుకువెళ్లి పోరాడుతామన్నారు.కార్యక్రమంలో బ్యాంకు



మేనేజర్ కె రమేష్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బేతమళ్ళ చంద్రయ్య,గండు నాగన్న దార్ల రామ్మూర్తి,జాటోత్ హరిచంద్,పింగిలి శ్రీను, మంగ్యానాయక్,దేవేందర్,నాగరాజు,సంతోష్ ఐఒబి బిజినెస్ కరస్పాండెంట్ భూక్య వీరన్న పాల్గొన్నారు.

## సింగపూర్ లో క్రికెట్ టోర్నమెంట్





నస్పూర్, ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక):సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో యువకులందరూ కలసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం ముఖ్యఅతిథిగా కుర్రె చక్రవర్తి పాల్గొని మాట్లాడుతూ.. సింగపూర్ యువకులందరూ ఒక పట్టుదలతో మొదలు పెట్టిన కార్యక్రమం సక్సెస్ కావాలని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని యువకులను ప్రోత్సహిస్తూ సింగపూర్ గ్రామ యువకులు మరెన్నో విజయాలను సాధించాలని సింగపూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సింగపూర్ గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

## కీ. శే. సిద్ధాంతి శంకరయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 02):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కీ.శే.సిద్ధాంతి శంకరయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు సిద్ధాంతి కళాధర్, సిద్ధాంతి దీక్షిత్, కోదురుపాక గ్రామ డప్పు కళాకారులకు ఈ రోజు డప్పులను పంపిణీ చేయడం జరిగింది.

## పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భీమారం ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలోని కొత్తగూడెం కాలనీలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి9 న్యూస్ చానల్ చైర్మన్ తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, మరియు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు దెబ్బేటి శంకర్, సుంకరీ దుర్గయ్య, దెబ్బెటీ రాములు, గోస్కుల కొమురయ్య, దాసరి చంద్రమౌళి, దాసరి రమేష్, పందుల తిరుపతి, దాసరి మధు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేద్దాం

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 2, (తెలంగాణ పత్రిక): మునగాల మండలం ముకుందాపురం ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తామని మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఆదివారం ముకుందాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న క్రమంలో వచ్చే సంవత్సరం వరకు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని గ్రామ పెద్దలు, విద్యావేత్తలు, యువత సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. గ్రామస్తుల సలహాలు సూచనలు తీసుకొని వచ్చే సంవత్సరం వరకు క్రమపద్ధతిలో అమలు చేసి పాఠశాలల అభివృద్ధి, పిల్లల సంఖ్య పెంచాలని లక్ష్యం గా పెట్టుకున్నారు. పాఠశాల అవసరాల మేరకు డీసీపీ కోటిరెడ్డి కంప్యూటర్, ప్రింటర్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.



## ప్రజల మధ్య అసమానతలు పెంచే బడ్జెట్-

# కార్మిక వ్యతిరేక ప్రభుత్వ రంగ సం.స్థలను ధ్వంసం చేసే బడ్జెట్

## ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.. కష్టజీవులకు వ్యతిరేకం- సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 02):నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. .గతంలో 48 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు. ఏడు లక్షల కోట్ల రూపాయలకు సవరించారు. ఇప్పుడు 50 లక్షల కోట్ల రూపాయలంటే..గతంతో పోల్చుకుంటే..మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే..పోయిన సారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. ప్రజల మధ్య అసమానతలు పెంచి కార్పొరేటు శక్తులకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉంది అన్నారు. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలు ఎలా ఉందనేది చూడాలి. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగం. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదు. ఉపాధి హామీకి గత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే..ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. బీజేపీ నాయకత్వంలో ఉన్న స్టాండింగ్ కమిటీ ఉపాధి హామీ పని దినాలను పెంచాలనీ, కేటాయింపులు పెంచాలనీ, రోజువారీ వేతనాన్ని పెంచాలని చెప్పింది. ఉపాధి హామీకి పెంచకుండా మీరు ఎలాఅభివృద్ధిని చేయగలరు? ఎట్ల వికాస్ భారత దేశాన్ని తీర్చిదిద్దుతారు? ఎట్ల వలసలను నివారించగలుగుతారు? ఉపాధి హామీ అంటే ఏమిటి? మోడీకి ఉపాధి అంటే అంబానీ, అదానీ, కార్పొరేట్లకు ఉపాధి కల్పించడం. పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. దాన్ని నిర్మూలించాలంటే ఏంచేయాలి? ఆహారభద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలి. 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో రూ.2.70 లక్షల కోట్లు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ.. తగ్గిస్తూ..పోయినేడాది రూ.2.03 లక్షల కోట్లకు కుదించింది. సవరించిన అంచనాల్లో రూ.1.97 లక్షల కోట్లకు కుదించారు. ఇక అంతకంటే ఎక్కువ కేటాయించలేని మోడీ సర్కార్ చెప్పేసింది. ఇప్పుడు రూ.2.04 లక్షల కోట్లు ఇచ్చేస్తున్నాం అని ప్రకటించింది. ఇంకా పేదరికం లేని భార తాన్ని ఎలా సృష్టిస్తారు? అందుకే ఈ బడ్జెట్ పేదిరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్. భారతదేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. పోయిన సంవత్సరం రూ.2.60 లక్షల కోట్లు కేటాయించింది. ఖర్చుపెట్టింది 1.90 లక్షల కోట్ల రూపాయలే. అంటే, రూ.75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పింది. ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని మనం? దీన్ని గ్రామీణ ప్రభుత్వం అని ఎలా అంటాం? పజ్రల ప్రభుత్వం అనాలా? ఇది అంబానీ, అదానీ ప్రభుత్వం కాకపోతే ఇంకేమవుతుంది? మల్టీనేషనల్ కంపెనీల ప్రభుత్వం కాకపోతే ఏమవుతుంది? గ్రమీణాభివృద్ధికి రూ.75 వేల కోట్లు తగ్గించడమేంటి? మానవుల వ్యాధులకు ప్రధాన కారణం తాగే నీళ్లు శుభ్రంగా లేకపోవడం, సరైన ఆహారం అందకపోవడమే కారణమని ఐక్యరాజ్యసమితి ఘోషిస్తున్నది. పోయిన సంవత్సరం జల జీవన్(రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ.70 వేల కోట్లు కేటాయించి...దాన్ని రూ.22 వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులనే జలజీవన్ కు వాడారు. ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? మీకు మినరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్ వాటర్ వస్తాయని చెబుతున్నారు. కిన్లీ, బిస్లరీ, టాటా, పెప్సీ, కోకకోలా, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఎన్నో కంపెనీలు వచ్చాయి కాబట్టి శుభ్రమైన వాటర్‌ను మీరు కొనుక్కుని తాగండి..మేం డబ్బులను ఇవ్వబోం అని తేల్చి చెప్పింది. ఇప్పుడు గొప్పగా రూ.65 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు గొప్పగా చెప్పింది. పోయినసారే ఖర్చుపెట్టలే..ఈసారి ఏం ఖర్చుపెడుతుంది? ఇంకా విచిత్రకరమైన, ఆందోళనకరమైన అంశాలేంటి అంటే..రైతులకు అత్యంత ముఖ్యమైనది యూరియా. పోయిన బడ్జెట్‌లో యూరియాకు రూ.1.19 లక్షల కోట్లు కేటాయించి రూ.1.18 లక్షల కోట్లను ఖర్చు చేసింది. ఇప్పుడు 1.18 లక్షల కోట్ల రూపాయలనే ప్రకటించింది. వ్యవసాయానికి సరిగ్గా నిధులు ప్రకటిస్తే రైతు బతుకుతాడు. ఈ ప్రభుత్వానికి అది ఇష్టం లేదు. రైతులు బతికితే కంపెనీలు వ్యవసాయంలోకి రావు. జీడీపీలో రూ.70 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి మల్టీనేషనల్ కంపెనీల దృష్టి పడింది. అందుకే ఫర్టిలైజర్లకు ఇచ్చే నిధులను పెంచలేదు. రైతులు దివాళా తీస్తే కార్పొరేట్లు వ్యవసాయాన్ని కబ్జా చేయడం సులువవుతందనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తున్నది. అందుకే వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు తగ్గించిందనే విషయం తేటతెల్లం అవున్నది. మూడో అంశం.. సామాజిక న్యాయం. ఎవరు కాదన్నా అవునన్నా మన దేశంలో కులం ఉంది. కుల వివక్ష ఉంది. మతముంది. మతపరమైన దాడులు జరుగుతున్నాయి. ఇవన్నీ నిర్మూలించాలనే విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రూ.54 వేల కోట్లు కేటాయిస్తే...సిమెంట్, ఐరన్ రేటు పెరిగిన నేపథ్యంలో అవి సరిపోదని మేం గొడవ చేశాం. అయినా, సర్కారుకు పట్టలేదు. రూ.32,426 కోట్లు అంటే దాదాపు 40 శాతం నిధులు కేటాయించిన దాంట్లో కత్తిరించి పడేసింది. ఇది అహంభావంతో కూడుకున్నది కాదా? అర్బన్ ప్రాంతానికి సంబంధించి రూ.30 వేల కోట్లు ఇచ్చారు. ఖర్చుపెట్టింది రూ.13,672 కోట్లు మాత్రమే. 60 శాతానికిపైగా నిధులు ఖర్చుపెట్టలేదు. కాగితాల్లో ఇప్పుడు ఇండ్లు కట్టుకునేందుకు రూ.60 వేలు ఇస్తామంటున్నారు? ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని? ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం అనొద్దా? పోయిన సంవత్సరం ఆరోగ్య రంగానికి రూ. 89 వేల కోట్లు కేటాయించి రూ.88 వేల కోట్లే ఖర్చుపెట్టారు. విద్యారంగానికి రూ.1.25 లక్షల కోట్లు కేటాయించి ఖర్చుపెట్టింది 1.14 లక్షల కోట్ల రూపాయలే. అంటే సవరించిన దాంట్లో 8 శాతం తగ్గించింది. సోషల్ వెల్ఫేర్ పట్ల మరింత దుర్మార్గం వ్యవహరించింది. 70,80 జనాభా ఉంది. ఈనాటికీ అంటరాని తనం విలయతాండవం చేస్తున్నది. కులం పేరుతో వివాహాలు చేసుకుంటే చంపేస్తున్నారు. ఈ పరిస్థితిని ఎదురించే శక్తి రావాలంటే సామాజిక న్యాయం చేయడం కీలకం. పోయినసారి రూ.52 వేల కోట్లు కేటాయించి..సవరణల్లో రూ.46 వేల కోట్లకు తగ్గించారు. అంటే 18 శాతం తగ్గించారు. కేటాయింపుల్లో పేపర్ల మీద బాగా చూపి గ్రామీణ ప్రాంతాలకు, సంక్షేమ రంగాలకు, సామాన్య ప్రజానీకానికి సంబంధించిన నిధుల్లో కేంద్రం నిర్ధాక్షిణ్యంగా కోతపెడుతున్నది ముమ్మాటికీ నిజం. రక్షణ శాఖకు పెంచింది. కార్పొరేట్లకు పన్నుల రాయితీ ఎక్కువగా ఇచ్చింది. కార్పొరేట్లకు సవరించిన అంశాల్లో పెంచుకుంటూ పోతున్నది. సామాజిక అంశాలకేమో తగ్గిస్తూ పోతున్నది. ప్రధానమంత్రి పేరుతో ఎస్సీ పిల్లలకు స్కాలర్ షిప్పులు ఇస్తున్నాం. పోయినసారి రూ.6,050 కోట్లు కేటాయిస్తే సరిపోవని చెప్పాం. రూ.4,500 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. సవరించిన దాంట్లో 22 శాతం కోతపెట్టారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఇది అన్యాయం చేయడం కాదా? ఆ పిల్లలు ఉన్నత చదువులు చదువొద్దనే కుట్ర దాని వెనుక ఉన్నట్టేగా? ఇది ఆధిపత్య కులాల బడ్జెట్ అని ఎందుకు అనొద్దు? ఇప్పుడు రూ.7 వేల కోట్లు ఇస్తామని గొప్పలు చెప్పకుంటున్నరు. ఎస్టీ పిల్లలకు ఇచ్చింది రూ.4,300 కోట్లు. సరిపోవని వాదించినా..ఖర్చుపెట్టింది రూ.3,630 కోట్లే. సవరణ పేరుతో మోడీ సర్కారు కట్ చేస్తున్నదనే విషయం స్పష్టమవుతున్నది. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 8 కోట్ల మంది మూడేండ్లలోపు చిన్నారులున్నారు..కోటిమంది వరకు గర్భిణీలున్నారు. తల్లికి పౌష్టికాహారం అందిస్తే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా పుడతారనే ఉద్దేశంతోనే అంగన్‌వాడీ కేంద్రాలను పెట్టారు. పోషక్-1, పోషక్-2 రెండింటికీ బడ్జెట్‌లో కోత కోసి పడేశారు. గత బడ్జెట్‌లో వైబ్రెంట్ ఇండియా అనే పథకాన్ని పెట్టారు. రూ.1,000 కోట్లు కేటాయించి రూ.209 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. వైబ్రెంట్ ఇండియా అంటే ఇదేనా? ఇలా చెప్పుకుంటూ పోతే మౌలిక సౌకర్యాల కల్పన మీద దృష్టి సారించలేదు. విద్యావైద్య రంగాలను డబ్బులు పెంచలేదు. సామాజిక పెన్షన్లకు రూ.9,300 కోట్లే కేటాయించారు. మూడేండ్లుగా దీన్ని పెంచలేదు. కేరళలో 60 లక్షల మంది పింఛన్ ఇస్తున్నారు. రాష్ట్రాలకు వాటా పెంచరా? మీరేమైనా భిక్ష వేస్తున్నారా? కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తానికి దుర్మార్గంగా



అన్యాయం చేసింది. తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రాజెక్టు కూడా లేదు. వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు కేటాయిస్తామన్నారు. వాటికీ బడ్జెట్‌లో నిధులు చూపలేదు. నిర్మలాసీతామన్ తెలుగింటి కోడలు. ఆమె గురజాడ మాటల్ని ఉటంకిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. గురజాడగారు ...తిండి కలిగితే కండ కలదోయ్..కండ కలిగిన వాడే మనుషోయ్...అన్నాడు. తిండేది? కండేది? ఆర్.ఎస్.ఎస్‌ను ఎట్ల ప్రసన్నం చేసుకోవాలి? అంబానీ, అదానీలను సంతృప్తి పరచాలా? ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ మల్టీనేషనల్ కంపెనీల చేతుల్లో ఉన్నాయి. ఈ బడ్జెట్ పేదరికాన్ని నిర్మూలించేది కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్. ఆకలి చావులను పెంచే బడ్జెట్. నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్. కొనుగోలు శక్తిని తగ్గించే బడ్జెట్. అసమానతలను పెంచే బడ్జెట్. వలసలను పెంచే బడ్జెట్. కార్పొరేట్లు తయారు చేస్తే ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో పార్లమెంట్ చదివిన బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ కేటాయింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఉద్యోగస్తులకు ఇన్‌కమ్ ట్యాక్స్ వేయబోమని గొప్పగా చెబుతున్నారు..దీనికి మేం వ్యతిరేకంగా కాదు. ఢిల్లీలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలాగైనా మచ్చిక చేసుకోవాలనే ఉద్దేశంతో చేసింది తప్ప మధ్యతరగతివారిపై ప్రేమ ఉండి కాదు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు ఎందుకు తీసుకురారు? అత్యంత దుర్మార్గమైన బడ్జెట్. మోడీ ప్రభుత్వం బరితెగించి కార్పొరేట్ల కోసం తీసుకొచ్చిన బడ్జెట్. మతోన్మాదం ద్వారా ప్రజల మధ్య చీలికలు తెచ్చే బడ్జెట్ ఇది. అన్నారు

---

## గోళ్ళపాడు లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2): ఖమ్మం జిల్లా గొల్లపాడు మండలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నటు వంటి నల్లబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు వారి మిత్రబృందం నల్లబోలు అశోక్ రెడ్డి, భక్తులందరూ పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని తిరిగి వారి ప్రదేశానికి క్షేమంగా చేరుకోవాలని భగవంతుని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక): నర్సంపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్- శ్రీలత కుమారుడు అభినయ్ - మృదుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేటనియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ చేల్పూరి రాజు,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, యువ మోర్చా జిల్లా నాయకులు అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, పల్లకొండ శ్రీనివాస్,చిలువేరు అన్వేష్, పొగాకు విగ్నేష్, బత్తుల నాగరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు



## తెలంగాణలో తెలుగుదేశం

# పూర్వవైభవం కోసం కలసి పనిచేద్దాం

### మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి ప్రభాకర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ ఆవునూరి దయాకర్ రావు నాయకత్వంలో గంభీరావుపేట మండల పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పట్టణ నాయకులకు మండలంలో వివిధ గ్రామాల నాయకులకు కార్యకర్తలు పార్టీ సభ్యత నమోదులో కీలక పాత్ర పోషించి ఉమ్మడి జిల్లాలోనే గంభీరావుపేట మండలం ను ఉన్నత స్థాయిలో నిలిపిన నా తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మండలంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగైందని ఇతర పార్టీలు అనుకున్న సమయంలో సభ్యత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ముందుకు నడిపారు మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్క



కార్యకర్తకు నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు

## అనంతపల్లి గ్రామంలో మడేల్లేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఈ రోజు మడెల్లేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్ ,కనుకయ్య, అంజన్న, లచ్చన్న, వంగపల్లి రాజారెడ్డి, మిర్యాల లక్ష్మారెడ్డి, జాగిరి శోభన్, వచ్చేసి విజయవంతం చేసినందుకు వాళ్లకు ధన్యవాదాలు తెలిపిన రజక సంఘం ప్రెసిడెంట్ అల్వాల ధర్మయ్య, వైస్ ప్రెసిడెంట్ అలవాల చెల్లయ్య, రజక సంఘం పెద్దలు పాల్గొన్నారు



## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్పీస్ నాయకులు

### ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బండారి నరేష్

కొడిమ్యాల ఫిబ్రవరి 02:తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బండారి నరేష్ ప్రధాన కార్యదర్శులు దుబ్బాక అరుణ్ మండల ఉపాధ్యక్షులు ఈదురు మహేష్ మండల జేఏసీ అధ్యక్షులు పరపెల్లి ప్రసాద్ సురుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌ,పద్మశ్రీ మంధకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా చంకన డప్పు వేసుకుని హైదరాబాద్ నడి ఒడ్డున జరిగే ర్యాలీ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దోమకొండ నరసయ్య కోలపురి రమేష్ పర్రపెల్లి ప్రభుదాస్ కొత్తూరి స్వామి పర్రపల్లి ఆనందం రామంచ లక్ష్మణ్ నేరెళ్ల మహేష్ తాండల భూమయ్య పెంట రాములు శంకు రాజు కొండయ్య అంజయ్య మల్లయ్య కిరణ్ సంతోష్ వీరయ్య జిల్లాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనం



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 02) సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు గ్రామంలోని పూర్వ విద్యార్థులు 2004-2005. బ్యాచ్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని తమ అనుభూతులను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు నర్సింలు, నాగభూషణం, రమాదేవి, వెంకటపద్మ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది, పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ ఆశీర్వాదాలు అందించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



ముస్తాబాద్ ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక):ఆదివారం రోజున ముస్తాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జింక పవన్ ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ ఎన్నికలో న్యూ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా తుపాకుల సంతోష్ ( తెలంగాణ పత్రిక), ప్రధాన కార్యదర్శి గా కొమ్ము బాబు ( సూర్య), క్యాషియర్‌గా దొంతుల దినేష్ (చురకలు ) ఎన్నికయ్యారు. సభ్యులుగా బరిగెల రమేష్ , చింతల మహేష్, కస్తూరి వెంకట్ రెడ్డి, జంగ బాలకిషన్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో విజేత రాయికల్ ప్రెస్ క్లబ్

రాయికల్ ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక:రాయికల్ పట్టణ కేంద్రంలోని సాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ ఫ్రాంచెస్ కు రాయికల్ ప్రెస్ క్లబ్ కు మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ప్రెస్ క్లబ్ 10 ఓవర్లలో 81 పరుగులు సాధించగా, రాయికల్ ఫ్రాంచెస్ 67 పరుగులు సాధించారు. 14 పరుగుల తేడాతో రాయికల్ ప్రెస్ క్లబ్ టీం క్రికెట్ విజేతగా నిలిచారు. వీరికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ట్రోఫీ తో పాటు, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్,సింగిడి శంకరయ్య,వెంకటరమణ, ఎనుగంటి రవి,గుర్రాల వేణు,కల్లెం శ్రీనివాస్,సుందర్, బొంగోని శ్రీనివాస్,ముజాఫర్,తీగుల్ల గోపి, రషీద్, సుధాకర్, జితేందర్, కృష్ణారెడ్డి, షాకీర్,రాజేష్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసానికి ప్రత్యేకం - వసంత పంచమి శుభదినం

### - సరస్వతీ దేవికి ప్రీతి పాత్రమైన వసంత పంచమి సందర్భంగా తెలంగాణ పత్రిక పాఠకులకు ప్రత్యేకం

ప్రతీ సంవత్సరం హిందూ క్యాలెండర్ ప్రకారం వసంత పంచమిని మాఘ మాసంలో శుక్లపక్షం పంచమినాడు జరుపుకుంటాము.వసంత పంచమి నాడు ప్రత్యేకించి సరస్వతీ దేవిని ఆరాధిస్తూ ఉంటాము.వసంత పంచమి నాడు పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తూ ఉంటారు. సరస్వతీ దేవిని వసంత పంచమి నాడు ఆరాధించడం వలన విద్య బాగా వస్తుందని నమ్ముతారు. సనాతన ధర్మంలో వసంత పంచమికి ఉన్న ప్రాధాన్యత ఇంత అంతా కాదు.వసంత పంచమి నాడు పసుపు రంగులు దుస్తులు ధరించి, పసుపు రంగు పండ్లు, పూలు, దుస్తులు సరస్వతీ దేవికి పెట్టి పెట్టి పూజిస్తారు. వసంత పంచమి నాడు నాలుగవ అమృత స్నానం కుంభమేళాలో నాలుగవ అమృత స్నానం వసంత పంచమి నాడు ఉంటుంది.ఇప్పుడు ప్రయాగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో నాలుగవ అమృత స్నానం వసంత పంచమి రోజు వచ్చింది కనుక, ఆ రోజు పెద్ద ఎత్తున భక్తులు కుంభమేళాలో స్నానం చేస్తారు.



### ఈ సంవత్సరం వసంత పంచమి...

పండితులు చెప్పిన దాని ప్రకారం, మాఘ మాసంలో శుక్లపక్ష పంచమి ఫిబ్రవరి 2వ తేదీన వచ్చింది.ఈరోజు సరస్వతీ దేవిని ఆరాధించడం వలన విశేష ఫలితాలని పొందవచ్చు. ఆమె ఒక చేతిలో వీణ, ఇంకో చేతిలో పుస్తకం, మూడవ చేతిలో మాల, నాలుగవ చేతిలో ఆశీర్వాదం ఇచ్చే భంగిమలో ఉంటారు. వసంత పంచమి నాడు సరస్వతీ దేవిని ఆరాధించడం ద్వారా కుటుంబమంతా ఆమె ఆశీర్వాదాలని పొందవచ్చని, జ్ఞానం కలుగుతుందని నమ్ముతారు.

### వసంత పంచమి నాడు చేయాల్సినవి... వసంత పంచమి నాడు బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవాలి. సూర్యుడికి అర్ఘ్యం సమర్పించాలి..

ఆ తర్వాత పసుపు రంగు దుస్తుల్లో సరస్వతి దేవిని ఆరాధించడం మంచిది. సరస్వతీ దేవికి పసుపు రంగులో ఉండే దుస్తులు, పసుపు రంగు పూలు, సమర్పిస్తే శుభ ఫలితాలు కలుగుతాయి. పుస్తకాలను పెన్నులని సరస్వతి దేవి ముందు పెట్టి పూజ చేస్తే కూడా మంచి ఫలితం ఉంటుంది. వసంత పంచమి నాడు ఏం చేయకూడదు? వసంత పంచమి నాడు మొక్కలని కొట్టకూడదు. వసంతకాలం మొదలవుతుంది కాబట్టి చెట్లని, మొక్కలని జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రకృతిని కాపాడాలి. వసంత పంచమి నాడు మాంసం, మద్యం వంటివి సేవించకూడదు. అలా చేయడం వలన చెడు ఫలితాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వసంత పంచమి నాడు ఉపవాసం ఉండాలి. లేదా సాత్విక ఆహారం తీసుకోవడం మంచిది.

### వసంత పంచమి నాడు చేయకూడనివి...

వసంత పంచమి నాడు మొక్కలని కొట్టకూడదు. వసంతకాలం మొదలవుతుంది కాబట్టి చెట్లని, మొక్కలని జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రకృతిని కాపాడాలి. వసంత పంచమి నాడు మాంసం, మద్యం వంటివి సేవించకూడదు. అలా చేయడం వలన చెడు ఫలితాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వసంత పంచమి నాడు ఉపవాసం ఉండాలి. లేదా సాత్విక ఆహారం తీసుకోవడం మంచిది.

### జ్ఞాన సరస్వతి పూజకు అనుకూలమైన సమయం...

వసంత పంచమి నాడు సరస్వతి దేవిని ఉదయం 7:09 నుంచి మధ్యాహ్నం 12:35 వరకు పూజించొచ్చు. మాఘ శుక్ల పంచమి ఫిబ్రవరి 2న ఉదయం 9:14కు మొదలవుతుంది.ఫిబ్రవరి 3న ఉదయం 6:52 వరకు ఉంటుంది. పురాణాల ప్రకారం, బ్రహ్మ దేవుని నోటి నుంచి సరస్వతి మాత ఆవిర్భవించింది. ఈరోజు సరస్వతి మాత దర్శనమిచ్చి, ఈ లోకానికి ఒక శబ్దాన్ని ఇచ్చిందని చెబుతారు. వసంత బ్నుతువు ప్రారంభంలో ఆహ్లాదకరమైన వాతావరణం ప్రారంభమవడంతో సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుంది.అందుకే వసంత పంచమి రోజున ఇంట్లో తప్పనిసరిగా సరస్వతీ దేవిని పూజించాలని పండితులు చెబతారు. ఇలా చేయడం వల్ల పిల్లలు భవిష్యత్తులో మంచి పురోగతిని సాధిస్తారు.ఈసారి వచ్చే వసంత పంచమి పండుగ సమయంలో అనేక శుభ యోగాలు ఏర్పడనున్నాయి.ఈ పర్వదినాన ఉత్తరాభాద్ర నక్షత్రం వేళ శివ యోగం, సిద్ధి యోగం ఏర్పడనున్నాయి. అంతేకాదు మకరంలో సూర్యుడు, బుధుడి కలయికతో బుధాదిత్య రాజయోగం ఏర్పడనుంది.ఈ వసంత పంచమి శుభ సందర్భంగా సరస్వతి దేవి అనుగ్రహానికి పాత్రులవుతారని ఆశీస్తూ....




వ్యాసకర్త : పోతుగంటి సంపత్ కుమార్
జర్నలిస్ట్,యాదాద్రి భువనగిరి జిల్లా.

## జిడిఆర్ హైస్కూల్లో రంగోత్సవ్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్



### - పాల్గొన్న ఎల్కేజి నుండి టెన్త్ విద్యార్థిని, విద్యార్థులు
### - సెలెక్ట్ అయిన 70 మంది విద్యార్థులకు రంగోత్సవ్ నిర్వహిణ

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ హైస్కూల్లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సవితలు మాట్లాడుతూ ఈ స్కూల్లో రంగోత్సవ్ ఆర్ట్ కాంపిటీషన్ ఎల్కెజి నుండి టెన్త్ వరకు 70 మంది విద్యార్థిని విద్యార్థులు సెలెక్ట్ అయినారని తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆదివారం కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్, నిర్వహించామని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషంగా ఈ కాంపిటీషన్లో పాల్గొని డ్రాయింగ్, కలరింగ్ చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు రంగోత్సవ్ ఆర్ట్ కాంపిటీషన్లో సెలెక్ట్ అయి నిర్వహించినందుకు హైస్కూల్ యజమాన్యాన్ని ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మహ ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్రం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టీపీసీసీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమనికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజవర్గం నుండి కదలినా కాంగ్రెస్ నాయకులు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ఈరోజు ఆదివారం నాడు ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సీతక్క రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే లు, చైర్మన్లు,కార్పొరేటర్ నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, ప్రశాంత్ రెడ్డి,సేవాదళ్ వెంకటేష్ , నూతలకంటి రాజు గద్ద క్రాంతి కిషోర్ నరేష్ బాలరాజు పూర్ణిమ సుజాత , లక్మి రాజశేఖర్ చందు నాయక్ జిత్తు,నక్క శివ,రఘు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి02(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త రాజు వివాహానికి ఆదివారం దౌల్తాబాద్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల ప్రజా ఉద్యమానికి గుర్తింపు లభించింది

### - అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు
### - మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయం
### - మంద కృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం
### - కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 02,(తెలంగాణ పత్రిక):మూడు దశాబ్దాల ప్రజా ఉద్యమానికి ప్రతీకగా మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షణీయమని కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ మాదిగ జాతి వర్గీకరణ, అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ నీతి నిజాయితీ నిబద్ధతకు



మారుపేరని ఆయన కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం మాదిగ జాతి పట్ల బీజేపీ పార్టీకి ఉన్న అంకితభావ%శీ% ఏమిటో అర్ధం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ అణగారి వర్గాల పట్ల అండగా ఉంటూ దేశ అభివృద్ధిలో ఆ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుంది అన్నారు. చిన్నకిష్టాపూర్ ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పిఎస్ ప్రతినిధులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డునిచ్చిన నరేంద్ర మోడీకి మాదిగలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి



మండల బీజేపీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, చిన్నకిష్టాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సోమి కర్ణాకర్, చిన్న కిష్టాపూర్ బూత్ అధ్యక్షులు తన్నీరు యాదగిరి, ప్రధాన కార్యదర్శి పాపగోని సదానందగౌడ్, గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కర్రోల ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు హరిబాబు మాదిగ, సీనియర్ నాయకులు లింగాల కనకయ్య, యూత్ సభ్యులు విష్ణు, భరత్, రాజు, జూపల్లి మహేష్ యువసేన యూత్ అధ్యక్షులు సంతోష్, శివాజీ యూత్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్, సాయికుమార్, చందు,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా..! కంటికి రెప్పలా కాపాడుకుంటా..!

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి
### - టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

కొండపాక, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరు నిరాశ చెందొద్దని, అభద్రత భావానికి గురి కావద్దని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అధ్యక్షతన కొండపాక మండలం దమ్మక్కపల్లిలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బండారు శ్రీకాంత్ రావు ముఖ్య అతిధిగా హాజరైన మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సంతోష్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు గోపాల్ రావు, తీగుల్ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్, అంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ నర్సింగారవు, గణపతిరెడ్డి, ఐఎన్టియుసీ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఫరూక్ జానీ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుంచెం రవి, ఎన్ఈస్యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజకీయ ప్రయోజనాల మీదకే బడ్జెట్..

### - మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబాగౌడ్

కొండపాక, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక):బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసమే బడ్జెట్ను ప్రవేశపెట్టిందని కొండపాక మండల ఎంపిటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు చింతల సాయిబాబాగౌడ్ విమర్శించారు. ఆదివారం ఆయన వెలికట్ట చౌరస్తా వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకి బడ్జెట్లో కేటాయింపులు చేశారని, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే నిధులు కేటాయించాలని, కేంద్ర డీజీపీలో రాష్ట్ర వాటా ఐదు శాతం ఉన్నప్పటికీ తెలంగాణకు మాత్రం నిధులను కేటాయించకుండా మొండి చేయి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నుల రూపంలో 26 వేల కోట్లు కేంద్రానికి వెళు



తున్నప్పటికీ రాజకీయ కారణాల వల్లనే తెలంగాణపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిన్న చూసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీ పక్షాన 8 మంది ఎంపీలు గెలిచినప్పటికీ మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని విజ్ఞప్తులు చేసినా మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

## ఆపదలో ఉన్న జరీన కుటుంబాన్ని ఆదుకున్న పూర్వ విద్యార్థులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ... తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 2..తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలలో చదువుకున్న క్లాస్ మేట్ జరీన భర్త కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని జరీన ఆపదలో ఉందని 2003-2004 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు అందరు కలిసి 21000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేయడం కోసం మిర్యాలగూడెం వెళ్లి కలిసి పరామర్శించి సహాయం అందించి ఆదుకుని,ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చివచ్చారు.ఈ కార్యక్రమంలో కొండగడుపుల సుభద్ర ,అంబేద్కర్,బొజ్జ గిరి, జానీ పాష,యాకూబ్,కల్లూరి గణేష్ పాల్గొన్నారు

# అంబేద్కర్ సాక్షిగా ఆలేరులో కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం

### - సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ




యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 02దేశ సంపదను బడా కార్పోరేట్ లకు దోచిపెట్టడమే కాకుండా,ఫిబ్రవరి1న పార్లమెంటు లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగానే ఉన్నదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి లు విమర్శించారు.ఫిబ్రవరి 2 నాడు ఆలేరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ప్రతులను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తగలబెట్టారు.ఈ సందర్భంగా జనార్ధన్, బిక్ష పతి లు మాట్లాడుతూ, బీ జే పీ మోడీ కి ప్రతి ఎన్నికలలో ప్రజల ఓట్లు,అధికారం అవసరం తప్ప ప్రజల బాగోగులు పట్టవని,రైతులు, కూలీలు, కార్మికులు, ఉద్యోగులు,నిరుద్యోగులు, దేశ అభివృద్ధి ఏమాత్రం పట్టదని చెప్పడానికి ఈ ప్రజా వ్యతిరేక బడ్జెటే నిదర్శనమని స్పష్టం స్పష్టం చేశారు.బడ్జెట్ ను మోడీ ప్రజా బడ్జెట్ అని అభివర్ణించడాన్ని జనార్ధన్,బిక్ష పతి లు తీవ్రంగా వ్యతిరేకించారు.ప్రజా బడ్జెట్ అంటే ప్రజల అవసరాలు,సౌకర్యాలు ఏవీ లేకుండా,నిరుద్యోగులకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాటెత్తకుండా,రైతులకు సాలీడుగా సబ్సిడీలు,కనీస మద్దతు ధర,కుటీర పరిశ్రమలు,చేతి వృత్తులవారికి చేయూత ఏదీ లేకుండా సర్వం దేశ ప్రజల సంపదను దోచిపెట్టినట్లుగానే బడ్జెట్ లో కూడా సామ్రాజ్యవాద,బడా కార్పోరేట్ శక్తులకు,సంపన్న వర్గాలకే అధిక నిధులు కేటాయించి దేశ ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా,నిరుద్యోగ యువత ను,రైతాంగాన్ని ఈ బడ్జెట్ మోసం చేసిందని,దేశానికి బువ్వ పెట్టే రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తేవడంలో విఫలం అయిందని తీవ్రంగా విమర్శించారు.ప్రజా,రైతు,కార్మిక,అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకమైన ఈ కేంద్ర మోడీ ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు నిరశించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు తమ్మడి రమేష్, కుర్రి సత్యనారాయణ,ఇక్కిరి బీరయ్య,వరిమడ్ల శ్రీనివాస్,ఇక్కిరి సిద్దులు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూర్తి కంఫర్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అగ్నిప్రమాదం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ భగయత్ లో శిల్పరామం సమీపంలో మూర్తీ కంఫర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లో అగ్నిప్రమాదంషార్ట్ సర్క్యూర్ తో అగ్ని ప్రమాదం సంభవించినట్టు తెలుస్తుంది.పత్తి, ఫోం కి సంబంధించిన పర్పులు, పిల్లో, ఇతర సాఫ్ట్ వస్తువులు మంటలకు ఆహుతి అయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పుతున్నారు.



## కమాన్ శంకుస్థాపన లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) భూమి పూజ ఆదివారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.న్యూ శాంతి నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ముఖద్వరం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం అందించిన బియ్య లింగయ్య గారి కుటుంబ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు ఈ కార్యక్రమం లో న్యూ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ , గౌరవ అధ్యక్షులు మన్నే సిద్ది రాములు, జనరల్ సెక్రెటరీ బాదే ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నడిపూడి భాస్కర్ కొండం రాఘవేందర్ రెడ్డి, తన్నేరు కొండల్ రావు, ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్, లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి ,సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ బచ్చ నర్సింహా, ఆర్గనైజర్ సెక్రటరీ సంబరం శివ కుమార్, గువ్వల భరత్ కుమార్, అంబటి సందీప్, గాలేగోని అజయ్, కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్, పబ్బతి పుష్ప లత , చంద్ర కళ, మంజుల , వెంకట్ లక్ష్మి , మల్లమ్మ రజితమ్మ,సోము బాలమణి,ఈగ ఆంజనేయులు,ఈగ రాజేష్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉద్యోగుల అసోసియేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 02తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగస్తులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ప్రధాన కార్యదర్శి అజయ్ హుస్సేన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్ ఫరాతుల్లా బియబాని ముజఫర్ అలీ బాబా మిస్బావుద్దిన్ మహమ్మద్ అఫ్రోచ్ ఖయ్యాం జాఫర్ ఉద్దీన్ సలీం సలీం పాషా అక్బర్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం కెసిఆర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )ఎర్రవెల్లి లోని తన (కెసిఆర్ ) నివాసం లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( కేసిఆర్) ను కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .



## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం...

### - ప్రజాబంద్ పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని విమర్శించారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణపై ప్రేమ చూపలేదు అందరికీ సమాన వాటాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ వారి వ్యాఖ్యలను వాడారు మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కాదా తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కానీ బడ్జెట్లో రాష్ట్రానికి ఏమి తీసుకురాలేదని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రశ్నించారు

## కొప్పులపల్లి లో ఘనంగా ప్రారంభమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 02తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మాసాయిపేట మండలం కొప్పుల పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రారంభమైన రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు. శనివారం రోజు విగ్రహాలకు పూజలు నిర్వహించి, ఆదివారం రోజు హెూమము, కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో కొప్పులపల్లి గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నల్లబెల్లి ఫీబ్రవరి 02 (తెలంగాణ పత్రిక)నల్లబెల్లి మండలం రామతీర్థ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పథకాలలో భాగంగా నల్లబెల్లి మండలము లో నీ రామతీర్థం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి , ఇండ్లులేని పేదలకు 33 ఇందిరమ్మ ఇండ్లు,71 ఆహార భద్రత (రేషన్)కార్డులు ఆత్మీయ భరోసా కింద 20 కి పైగా రైతులకు ఇవ్వడం ఆనందంగా ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామతీర్థ గ్రామపాటి అధ్యక్షుడు మెరుగు శీను ఉపాధ్యక్షులు చిర్ర నరేష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎండి తహరా మండ కల్పన బద్ది సంపత్ పొదిల శోభను తోపాటు పొదిలా అశోక్,మెరుగు చందర్, మండ శోభన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక)నియోజకవర్గ ఇన్చార్జి మండముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన సాయిబాబా కాలనీ వాసులు ఇందిరమ్మ రాజ్యానికి స్ఫూర్తి. గీ పని పడ్డది బిడ్డా అని ఉప్పల్ నియోజకవర్గ నలుమూలల నుండి ప్రతి రోజు వచ్చే ప్రతి ఒక్కరి కష్టంలో తోడుంటున్న. వారి కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి అండతో... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నడు పని అయ్యాక సల్లగుండు బిడ్డ అని దీవించే అమ్మలు, అక్కల దీవేనలు రేవంత్ సర్కార్ కు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెయ్యి ఏనుగుల బలం అందిస్తాయి. ఈ సందర్భంగా కాలనీ సమస్యలపై మందమలు పరమేశ్వర్ రెడ్డిని కలిసిన సాయిబాబా కాలనీ ప్రెసిడెంట్ లెక్కల అంజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ సవుల్లా సురేష్, సాయిబాబా కాలనీ వాసులు మీ సమస్యలకు నేను తోడుగా ఉంటానన్న నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

## గ్రామ దేవతలకు గంగనీళ్లు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02పట్టణంలోని కోటార్మూర్ వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామదేవతలకు గంగనీళ్లు పోసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్?ఛార్జి వినయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్? సాయిబాబా గౌడ్, శేఖర్ రెడ్డి, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న బడ్జెట్

## - బిజెపి నాయకులు గోనె శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సీట్లు పంచుకోని హర్షం వ్యక్తం చేశారు.బి ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ 2025-2026 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్య తరగతి పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపయాని ముఖ్యంగా ఉద్యోగులకు 12 లక్షల ఆదాయం పన్ను రద్దు చేసి ఉద్యోగులకు మధ్య తరగతి ప్రజలకు మోదీ సర్కారు బహుమతి ఇచ్చిందని రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుంచి 5లక్షలకు పెంచింది. ప్రతి సంవత్సరం 10,000 మెడికల్ సీట్లు వచ్చే ఐదు ఏళ్లలో 75,000 మెడికల్ సీట్లు. ఎం ఎస్ ఎం ఈ లకిచ్చే రుణాలు రూ.5.లక్షల నుంచి 10లక్షలకు పెంచింది. 8 కోట్ల మంది చిన్నారులకు కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0 వృద్ధి.నూతన విమానాశ్రయాల ఏర్పాటు విమాన సర్వీసులు ప్రభుత్వ పాఠశాలలో బ్రాడ్ బ్రాండ్ ఇంటర్నెట్ సౌకర్యం నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గింపు వైద్యం కోసం కొన్ని క్యాన్సర్ మందులపై పూర్తిగా ధరలు తగ్గించిందిని ఇలా




వికసిత్ భారత్ బడ్జెట్ 2025 - 2026 లో వ్యవసాయ, కార్మిక, పారిశ్రామిక రంగాలతో పాటు విద్య, వైద్య, రియల్ ఎస్టేట్, ఐటి రంగాల్లోనూ సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భారతదేశం అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ ఉపయోగ పడుతుందని అన్నారు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, వైద్యుల వీరారెడ్డి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, దాసరి యాదగిరి, దప్పు దత్తసాయి, తిరుపతి సత్యనారాయణ యాదవ్, పి.శ్రీనివాసరావు ,కావాలి నర్సింహ్మ, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్,రాయల్ సతీష్, తన్నీరు కొండల్ రావు, రామరాజు యాదవ్, తెలంగాణ సంపత్,పైడిపాల సాయిలు, సీకూరి కృష్ణ ముదిరాజ్, ఎక్కలదేవి నర్సింహ్మలు, పెరుమాళ్ శివ కుమార్, ప్రభావతి, మమత, కవిత, రాచకొండ శివకుమార్, శేఖర్, నాంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.బి

## నేడే కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 02నేడే కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం జరుగుతుందని విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలోని గత 26 సంవత్సరాలుగా మఠంపల్లి ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న కానుక మాత తల్లి మాకు తోడుగా ఉంటూ తమ సన్నిధికి వచ్చిన భక్తులందరిని చల్లగా దీవిస్తూ అందరి కోరికలు తీరుస్తున్న ఆ తల్లి పండుగను నేడు కొనియాడుచున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము లోక రక్షకుని అందించిన మరియ తల్లి మన బాధలను వ్యాధులను ఇతర సమస్యలను తమ కుమారుని మన కొరకు ప్రార్థించి మన అవసరాలను తీర్చి తల్లి కానుక మాత ఆ తల్లి దీవెనలు పొందుటకు ప్రతి ఒక్క క్రైస్తవ విశ్వాస భక్తులు దేవుని ఆశీస్సులు పొందడానికి రావాలని కోరారు.పూజా కార్యక్రమంలో ఉదయం 8:30 గంటలకు దివ్యబలి పూజా కార్యక్రమం ఫాదర్ మార్టిన్ పసుల గారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని మధ్యాహ్నం రెండు గంటలకు వత్తుల సమర్పణ సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ పురవీధులలో కానుక మాత తేరు ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి విచారణ గురువులు సిస్టర్స్ పాల్గొననున్నారు.

## తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం కోసం కలసి పనిచేద్దాం

### - మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి ప్రభాకర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ ఆవునూరి దయాకర్ రావు నాయకత్వంలో గంభీరావుపేట మండల పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పట్టణ నాయకులకు మండలంలో వివిధ గ్రామాల నాయకులకు కార్యకర్తలు పార్టీ సభ్యత నమోదులో కీలక పాత్ర పోషించి ఉమ్మడి జిల్లాలోనే గంభీరావుపేట మండలం ను ఉన్నత స్థాయిలో నిలిపిన నా తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మండలంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగైందని ఇతర పార్టీలు అనుకున్న సమయంలో సభ్యత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ముందుకు నడిపారు మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు

## గోసేవ చేయడం అంటే సకల దేవతల పూజించడంతో సమానం



### - బిజెపి మేడ్చల్ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక )నాగారం మున్సిపాలిటీ రాంపల్లి లో వెనాతుల శివాదిత్య శర్మ శ్రీమతి లాస్య ప్రణతి బృందావనం గోసేవా సంస్థ ఆధ్వర్యంలో 108 గోదాన మహా యాగ మహోత్సవ నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తో కలసి పాల్గొన్నారు,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నాగరాజు యాదవ్ తో కలిసి పాల్గొని బృందావనం యాప్ ను ప్రారంభించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

## లక్ష డప్పులు - వేల గొంతులు...

నస్పూర్, ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో జరుగు లక్ష డప్పులు - వేల గొంతుల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం శ్రీరాంపూర్ లోని బస్టాండ్ సెంటర్ లో డప్పు చప్పులతో ర్యాలీగా వచ్చి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. అదేవిధంగా భారీ సాంస్కృతిక ప్రదర్శనకు మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్, ఎం



ఎస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి చిప్పకుర్తి సతీష్, జిల్లా నాయకులు రామగిరి రాము, జనార్ధన్, మద్దెల భవాని, రమేష్, ప్రమీల, నాగిళ్ల మధునయ్య, సత్యనారాయణ, ఫ్రాన్సిస్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తక్షణ సేవలకు టోల్..




### - నెంబర్ ఫ్రీ. 1912

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక )ప్రస్తుత విద్యుత్ వినియోగం డిమాండ్ తీరును పరిశీలిస్తే రానున్న వేసవిలో డిమాండ్ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. డిమాండ్ ఎంతగా పెరిగినా.. దానికి తగ్గట్టుగా సరఫరా అందించేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రేటర్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ 1912 నంబర్ ద్వారా తక్షణ సేవలను పొందాలని వారు సూచించారు.

## పలువివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 2) జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ తండా రాథోడ్ పూరియా గారి కుమారుడి వివాహ వేడుకలకి మరియు జహీరాబాద్ పట్టణంలోని ఎస్.వి కన్వెన్షన్ లో ఝరాసంఘం మండలం కమాల్ పల్లి గ్రామానికి చెందిన బగ్గీ చంద్రప్ప పటేల్ కుమారుడి వివాహ వేడుకలకి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి వారితో పాటు సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మరియు మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు%ఐ%యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



## వలిమా వేడుకలో పాల్గొన్న టిజి ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



తెలంగాణ పత్రిక (ప్రతినిధి(ఫిబ్రవరి 2) జహీరాబాద్ పట్టణంలోని గౌరీ ప్యాలెస్ లో జహీరాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్ కుమారుని వలిమా వేడుకలో పాల్గొని నూతన వరునికి శు భాకాంక్షలు తెలిపిన టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు మాజీ ఎంపీటీసీ హసాన జావిద్ సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నవీద్ మోయిన్ ఖిజార్ ఖాన్ రిపోర్టర్ మీనాజ్ మొహమ్మద్ నసీర్ ఫైసల్ ఖురేషి అస్సర్ మౌలా తదితరులు ఉన్నారు

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్? చేసినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, నందిపేట ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్? నుంచి వచ్చి మండలంలోని వివిధ గ్రామాల్లో గంజాయి అమ్ముతున్న షేక్ అఫ్రోజ్?, షేక్ మహబూబ్?ను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించామన్నారు. నిందితుల నుంచి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు..



పాలకుర్తి ఫిబ్రవరి02 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు కుమారుడు దీపక్ రావు-యామినిల వివాహం హైద్రాబాద్ లోని హరిత ప్లాజా హోటల్ ఐఏఎస్ ఇన్స్టిట్యూట్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు..

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కర్ణాటక గాత్రకచేరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కల్పతరు మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ శివ్వ బృందం కర్ణాటక గాత్ర కచేరి కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేశ పంచరత్న,



అన్నమయ్య కీర్తనలు, భజన , త్యాగరాజ కృతులు లను నీరజాక్షి, కీర్తన, పూజ వైష్ణవి, మయూఖ, తులసి, జస్మిత, రవిక, సుశాంత్ మొదలైన వారు కీర్తనలను ఆలపించారు. గణేశా కౌతం, పుష్పాంజలి, చక్కని తల్లికి, అష్టలక్ష్మి , గరుడ గమన, రాధే గోవిందా, తరంగం, ఓంకార రూప, కళింగ నర్తన అంశాలను షణ్ముఖి, పుండరీక, శాన్వి, శర్వదా, అక్షర, సంజన, సాహితి, అనుష, హిమబిందు, హిమవర్షిత, మహిత, దర్శిని, చార్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

# గద్దర్ పై బండి సంజయ్ చేసిన వాక్యాలు తీవ్ర ఖండిస్తున్నాను

## - బండి సంజయ్ వెంటనే బహిరంగంగా క్షమాపణలు చేపాలి- మేకల దాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 199వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా యజ్జల దశరథ్ (సభ్యుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ) మరియు యజ్జల రాజేష్ (అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యజ్జల రాజేష్ మాట్లాడుతూ భారత దేశం లో అవతార పురుషుడు ఎవరైనా ఉన్నారు అంటే అది డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అని తెలియజేసారు. భారత దేశం లో అంటరానితనం, అస్పృశ్యత, లింగం, మతం, కుల దురహంకార దాడుల సంస్కృతిలో ప్రజాస్వామిక విలువలు, మానవీయ విలువలు అనుభవిస్తున్న వారికీ బాబాసాహెబ్ ఎపుడు తోడు ఉంటారు అని తెలియజేసారు. ఘట్కేసర్ లో అంబెద్కర్ విగ్రహం పెట్టడంలో న పాత్ర కూడా ఉండటం నాకు ఎంతో సంతోషకరం. యువత మొత్తం డా.బాబాసాహెబ్ అంబెద్కర్ ఆలోచన విధానం అనుగుణంగా కుల, మతాల, ప్రాంతాల, లింగ వివక్ష లేకుండా ప్రబుద్ధ భరత్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రజా యుద్ధనౌక గద్దర్ 76 వ జయంతి సందర్భంగా కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా మీసాల అరుణ్ కుమార్ వారి జీవిత చరిత్రని తెలియజేయటం జరిగింది. ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. ప్రజా గాయకుడు గద్దర్ జీవితంలో అనేక మైలురాళ్లు ఉన్నాయి. సాధారణ కుటుంబంలో పుట్టిన గద్దర్ అసాధారణ స్థాయిలో ప్రజాదరణ పొందాడు. ప్రజలను చైతన్యం చేయడంలో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యాడు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్నాడు. గుమ్మడి విట్టల్ రావు 31 జనవరి, 1949న మెదక్ జిల్లా తూప్రాన్‌లో జన్మించారు. అతని తండ్రి పేరు శేషయ్య, తల్లి లచ్చుమమ్మ. అతని తల్లిదండ్రులు కూలి పని చేసేవారు. అతను నిజామాబాద్ జిల్లా బోధన్‌లో తన ప్రాథమిక పాఠశాల విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రీ యూనివర్శిటీ కోర్సు పూర్తి చేసిన తర్వాత, అతను మెకానికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని అభ్యసించడానికి %=ుజుజెౌ%లో చేరాడు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత కొంత కాలం పాటు కెనరా బ్యాంకులో క్లర్క్‌గా పనిచేశాడు. ఆ ఉద్యోగం తృప్తిని ఇవ్వకపోవడంతో ఉద్యోగాన్ని వదిలిపెట్టాడు. విప్లవ రాజకీయాలకు చేరువ అయ్యాడు. కొంత కాలం పాటు రహస్య జీవితం గడిపాడు. సీపీఐ ఎంఎల్ గ్రూప్‌లో చేరాడు. కొంత కాలం తర్వాత జన నాట్య మండలిని ప్రారంభించాడు. పీపుల్స్ వార్ గ్రూప్ సాంస్కృతిక విభాగంగా జన నాట్య మండలి ప్రజల్లో చైతన్యం నింపింది. 1969లో విట్టల్ రావు (గద్దర్) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో పాల్గొన్నారు. తెలంగాణ సమస్యపై అవగాహన కల్పించేందుకు మహాత్మాగాంధీ పేరిట బుర్రకథ బృందాన్ని ఏర్పాటు చేశారు. కొంతకాలం పాటు, అతను భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం కుటుంబ నియంత్రణ, ఇతర సామాజిక ఇతివృత్తాలపై ప్రదర్శనలు ఇచ్చాడు. చిత్ర దర్శకుడు, 'ఆర్ట్ లవర్స్ అసోసియేషన్' అనే ఫోరమ్ వ్యవస్థాపకుడు బి.నర్సింగరావు గద్దర్‌ని గమనించి అతని నటనకు ముగ్ధుడయ్యారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఒక కార్యక్రమంలో ప్రదర్శన ఇవ్వమని ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం తరువాత, గద్దర్ ఆదివారం ఆర్ట్ లవర్స్ ఫోరమ్ యొక్క వారపు సమావేశాలకు హాజరు కావడం ప్రారంభించాడు. బి.నర్సింగరావు కూడా తన వెంట ఏదైనా రాసి తీసుకురావాలని కోరారు. తదుపరి వారపు సమావేశంలో, గద్దర్ తన మొదటి పాట %-% అపురో రిక్షా (స్టాప్ రిక్షా)ని పాట ఆలపించాడు. నర్సింగరావు పాటను వారి జీవితాలతో, వారి శ్రమతో ముడిపెట్టేలా మార్పులు చేయాలని సూచించారు. అప్పుడు గద్దర్ ఆదివారం సమావేశాలకు రెగ్యులర్ గా వచ్చేవాడు. ఆ క్రమంలో అనేక పాటలు రాశాడు. వారు తమ మొదటి పాటల పుస్తకాన్ని ముద్రించారు. దీనికి "గద్దర్" అని పేరు పెట్టారు. పంజాబ్‌లోని ప్రసిద్ధ గదర్ పార్టీ తర్వాత. వీధుల్లో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళ్ళినప్పుడల్లా, ప్రజలు "గద్దర్ ప్రజలు వచ్చారు" అని చెప్పడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ పేరు తనకు నిలిచిపోయింది. అప్పటి నుంచి విట్టల్రావును గద్దర్ అని పిలుస్తున్నారు. ఇంతలో బి నర్సింగ్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్)తో ముడిపడి ఉన్నారని గద్దర్‌కు తెలిసింది. మెల్లగా గద్దర్ కూడా పార్టీకి దగ్గరయ్యారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం పుంజుకోవడంతో గద్దర్ మరోసారి తెలంగాణ వాదానికి మద్దతు తెలపడం ప్రారంభించి అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు, వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం పోరాడుతున్న వారందరికీ తన బలమైన మద్దతును ప్రకటించారు. హార్డ్‌కోర్ కమ్యూనిస్ట్ అయినప్పటికీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించే భారతదేశంలోని కొన్ని కమ్యూనిస్ట్ పార్టీల ఆలోచనలను పంచుకున్నారు. రాష్ట్రంలోని %ూజ%లు, %దీజ%లతో సమానంగా షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు రాజకీయ ప్రాతినిధ్యం ఉన్న సామాజిక న్యాయం కోసం తెలంగాణ కోసం పోరాడుతున్న వారితో తాను బలంగా ఉన్నానని ఓ టీవీ ఇంటర్వ్యూలలో అతను స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన గద్దర్ 2001 నుంచి జరిగిన మలి తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించాడు. తన పాటలతో తెలంగాణ ప్రజల్లో చైతన్యం రేకెత్తించాడు. తెలంగాణలో అనేక గ్రామాల్లో పర్యటించి తన పాటలతో ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించాడు. తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశాడు. ఏప్రిల్ 1997లో అతనిపై హత్యాయత్నం జరిగింది. అతనిపై మూడు బుల్లెట్లు కాల్చబడ్డాయి. అయినా కూడా అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఆయన నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చికిత్స చేయించుకోగా..ఒక బుల్లెట్ ఇంకా తన శరీరంలోనే ఉన్నట్లు తెలిసింది. మావోయిస్టులకు మద్దతుదారుగా చాలా కాలం పాటు కొనసాగిన గద్దర్ ప్రత్యక్ష ఎన్నికల పై వ్యతిరేకత కనబరిచేవాడు. బ్యాలెట్ కంటే బుల్లెట్ అనే శక్తివంతమైనదని గద్దర్ ప్రగాఢ విశ్వాసం. 2017 నుంచి గద్దర్ వైఖరిలో మార్పు వచ్చింది. మావోయిస్టులతో సంబంధాలను పూర్తిగా తెంచుకున్నాడు. తనకు తాను అంబేద్కర్ వాదిగా ప్రకటించుకున్నాడు. ఎన్నికల పట్ల అప్పటి వరకు వ్యతిరేకత ప్రదర్శించిన గద్దర్ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా తన ఓటు హక్కు వినియోగించుకున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన కొన్ని నెలలకే నక్సల్స్ తో చర్చలకు చొరవ తీసుకున్నారు. 2004 లో జరిగిన ఆ చర్చల్లో గద్దర్ కీలక పాత్ర పోషించాడు. విప్లవ కవి వరవరరావు, విప్లవ నాయకుడు కళ్యాణ్ రావు తదితరులు నక్సల్స్ , ప్రభుత్వం మధ్య చర్చలు సాకారం అయ్యేలా చూశారు. వయసు పై బడుతున్నా%ౌ%ప్రజా చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడం తగ్గించలేదు. ఈ ఏడాది జూన్ నెలలో గద్దర్ ప్రజా పార్టీ పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించాడు. వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సమాయత్తం అవుతున్నాడు. ఇటువంటి తరుణంలో కాలం కాటు వేసింది. కోట్లాది మంది అభిమానులను వీడి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు అని తెలియజేసారు. అరుణ్ కుమార్(ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త). ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అరుణ్ కుమార్(ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త). ఈ కార్యక్రమం లో మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం), కట్కూరి నర్సింగ్ రావు, ఈ శ్రీనివాస్(ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం), కె సత్యం, బి.గోపాల్, గణేష్, జాని, జయంత్, జి.ఆంజనేయులు, శ్రీను, వై వెంకటేశ్వర్లు, ఎస్ కృష్ణం రాజు, ఇ విష్ణు, సి, సచిన్ జి ప్రవీణ్, అఖిల్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మండల కమిటీ ఎన్నికకు హాడక్ కమిటి ఏర్పాటు



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2.పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం నూతన ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక కొరకు గ్రామాల వారీగా హడక్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ముదిరాజ్ మహసభ అద్యక్షుడు కరాట రమేశ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజుల హక్కుల కోసం అందరూ ఐక్యంగ ఉండాలనీ అన్నారు. ముదిరాజులు రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రభుత్వాల నుండి ఎలాంటి ఫలాలు సరైన రీతిలో అందడం లేదని తెలిపారు. ముదిరాజులు రాజ్యాధికారం దిశగా పనిచేయాలి అన్నారు. కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న తమను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఏర్పాటు చేసినా కమిటీలు టీములగా ఏర్పడి ఈనెల చివరి వారంలో నిర్వహించే మండల కమిటీ ఎన్నిక సభకు ముదిరాజులు భారీగా చేరుకొనే విధంగా హాడక్ కమిటీలు పాటుపడాలి అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రజిడెంట్ కిరణ్, జిల్లా ఉపధ్యక్షుడు నిరేడి గంగాధర్ ముదిరాజ్, పోతంగల్ మండల అధ్యక్షుడు సోప్ప శంకర్, ఉత్తం, ఆయ గ్రామాల ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎల్ఏ సభ్యుల సన్మాన కార్యక్రమం...

- సంఘ సభ్యుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా.
- సభ్యులందరికీ హెల్త్ కార్డులు, పీ ఎఫ్ కట్టించేల ప్రయత్నం చేస్తా
- సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేస్తా.
- నూతనంగా ఎన్నికైన టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్.





హుజురాబాద్ ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలో కరోనా సమయంలో 2020 సంవత్సరంలో ప్రైవేటు టీచర్స్ మరియు లెక్చరర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన టి పి టి ఎల్ ఎ ( తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ )అనే సంఘం మొదట 40 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 570 మంది సభ్యులకు చేరుకొని ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి సంఘంగా గుర్తించబడింది. గత ఆదివారం జరిగినటువంటి ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా రహమాన్ ఖాన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనికి సంబంధించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంట లోని స్థానిక పివిఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా టిపిటిఎల్ఏ అధ్యక్షులుగా రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సదయ్య, రాజశేఖర్, కోశాధికారిగా ఆకుల పద్మ,మీడియా కన్వీనర్ గా మహమ్మద్ అంకూస్, సలహాదారుగా కిషన్ తో పాటు ప్రతి పాఠశాల నుండి ఒక్కొక్కరిని ఎగ్జిక్యూటివ్ బాడీలోకి తీసుకోవడం జరిగింది. వీరందరి చేత టిపిటిఎల్ ఏ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని, అందరికీ హెల్త్ కార్డులు, హెల్త్ ఇన్సూరెన్సులు, పిఎఫ్ లు కట్టించేలా ప్రయత్నం చేస్తానని సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా కృషి చేస్తానని మీరందరూ నాపై అభిమానంతో నన్ను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు మునిపట్ల తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఎలక్షన్ కమిటీ సభ్యులు, టిపిటిఎల్ఏ మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, హుజురాబాద్ కాకతీయ కాలేజీ చైర్మన్ వేణుమాధవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



యాచారం ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక):-ప్రజల మధ్య ఐకమత్యానికి కాలనీలు ఎంతో ఉపయోగపడుతాయి.కుటుంబాల మధ్య స్నేహం,మమతానుబంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీలు ఆహ్లాదకరంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా,సమస్యలు సత్వరమే పరిష్కారం కావాలన్నా కాలనీకి కమిటీ అనేది ఎంతో అవసరం.ఇందులో భాగంగా యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఆదివారం నూతన కమిటీ వేయడం జరిగింది.ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడిగా కానమోని నరసింహ,ఉపాధ్యక్షులుగా దూసరి శివకుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కారింగ శంకర్,కార్యదర్శిగా ఉత్తర పల్లి మహేష్,కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు.ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు,ఉపాధ్యక్షులు కానమోని నరసింహ,దూసరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా ఇందిరమ్మ కాలనీని తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డబ్బులు వేల గొంతుల తో మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయండి

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి. 2ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్షల డబ్బులు కార్యక్రమంలో భాగంగా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్సీ మర్రిగూడెం గ్రామంలో వేల గొంతులు లక్షల డబ్బులు గోడ పత్రాలు అవిష్కరించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో గోడపత్రాలు ఆవిష్కరించారు వావిలాల సాంబశివరావు మాదిగ ములుగు జిల్లా ఎంఎస్పి వైస్ ప్రెసిడెంట్ మరియు ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల ఇన్చార్జ్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూగత సంవత్సరంఆగస్టు 1న. సుప్రీంకోర్టు షెడ్యూల్ కులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని తీర్పు ఇవ్వడం జరిగింది సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తూ ఈ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు షెడ్యూల్ కులాల వర్గీకరణ ముందు వరుసలో ఉండి మాదిగ మాది ఉప కులాల సమస్యలను పరిష్కరిస్తామని విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో వారికి అండగా ఉంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేయకుండా వెంటనే ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, యాసం మహేష్ మాదిగ, కోకిల మల్లికార్జున మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు చెన్న వంశీ మాదిగ, గ్రామ ప్రధాన కార్యదర్శి కోగిల ప్రవీణ్ మాదిగ, తిరుపతి, రాంబాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హాస్టల్స్‌లో నూతన మెనూ అమలు చెయ్యకపోతే ఆందోళన చేస్తాం





**- యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి 2 ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్ లో నాణ్యమైన భోజనం అందించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యుఎస్ఎఫ్ఐ ) జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన మెనూ విద్యార్థుల సంక్షేమం పై కమలాపూర్ బీసీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని ప్రకటన చేసినప్పటికి కేవలం పత్రికల్లో చూడడానికి మాత్రమే కనబడుతుంది కానీ విద్యార్థులకు నూతన మేను అమలు చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం పరిశీలన చేసి వారితో కలిసి భోజనం చేశారు.ఒక విద్యార్థికి కేవలం 50 గ్రాముల మటన్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఒక విద్యార్థికి 50 గ్రాముల మటన్ ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. దీనిని ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి విద్యార్థులకు సరిపడా మటన్ గాని చికెన్ గాని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చలికాలంలో పూర్తిస్థాయిలో దుప్పట్లు అలాగే దోమతెరలు ప్రభుత్వం అకాడమిక్ ఇయర్ ప్లానింగ్ ముందుగానే అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నూతన మెనూ అమలు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేష్ మహేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కుంభం కీర్తి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో,శంకరా కంటి వైద్య శిబిరం సమక్షంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసినారు. జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కే సి రెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కుంభం పౌండేషన్ చైర్మన్ కుంభ%శీ% కీర్తి రెడ్డి చిన్న వయసులో మంచి ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినారని.ప్రతి వ్యక్తి జీవితంలో కంటిచూపు ముఖ్యమని కంటి చూపు వలన ఎవరు ఇబ్బందులు పడవద్దని ఇబ్బంది ఉన్నవారికి కంటి చూపు కల్పించాలని ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాల లో అవేర్నెస్ కల్పించి దాదాపు 1000 మంది వరకు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొనేటట్టు చేసినారని, ఇందులో 250 మంది వరకు ఆపరేషన్ కోసం హైదరాబాదులోని శంకరా కమిటీ వైద్య శిబిరంలో ఉచితంగా ఆపరేషన్ కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు కుంభం కీర్తి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మీడియా ద్వారా తెలిపినారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేయాలని కోరినారు.

## ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి02:ఇందల్వాయి మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్? కులస్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి తదితరులు పాల్గొన్నారు. నడిపల్లిలో డిచ్?పల్లి మండలంలోని నడిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

## లక్ష్మీపురంలో అభివృద్ధి పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 2వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలోని చారిత్రాత్మకమైన ఈ దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో అభిషేక మండపం, కళ్యాణ మండపం, వేదిక, కాటేజీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ ప్రతి కట్టడాన్ని నిశితంగా పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన పనులు గురించి ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పీర్జాదిగూడలో లబ్ధిదారుకు సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ వాసులకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజురైన (సీఎంర్ఫ్ ) చెక్కును లబ్ధిదారుడు బి . రామ్ రెడ్డి కు ?20,500 చెక్కును స్థానిక మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి మాట్లాడుతూ, "పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మంది ప్రయోజనం పొందుతున్నారు" అని తెలిపారు.లబ్ధిదారుడు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్



గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసారం మహేష్, బుచ్చి బాబు,స

## సంగీత రెస్టారెంట్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం)ఉప్పల్ ఆదర్శనగర్ లోసంగీత రెస్టారెంట్ నిర్వాహకులు పోరెడ్డి మల్ల రెడ్డి ఆహ్వానం మేరకు రెస్టారెంట్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి ఆగం రెడ్డి,కొంపల్లి బాలరాజు,తుమ్మల దేవి రెడ్డి,అమరేశ్వరి,భాస్కర్ రెడ్డి అమర్ సత్యం,సంధ్య, జంగయ్య, జగన్ నక్క శివ గౌడ్. ప్రశాంత్ రెడ్డి. శ్రీహిత్ శర్మ. పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:02శాసనమండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మెగా రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**- సబ్ ప్లాన్ నిధులు ఒక్క కోటి 30 లక్షలు మంజూరు**

పెబ్బేరు వనపర్తి జిల్లా,02( తెలంగాణ పత్రిక)శాసనసభ్యులు మెగా రెడ్డి, ప్రతిపాదనలతో కూడిన అభ్యర్థనలను సానుకూలంగా స్పందించి పెబ్బేరు మండలానికి ఒక కోటి 30 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్లు సీసీ రోడ్లు మరియు డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించుకునేందుకు నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆదివారం రోజు కొత్త సూగూర్ గ్రామంలోని హరిజనవాడలో ఎస్సీ కాలనీలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పార్లమెంటు సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే మెగారెడ్డి, గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు గౌడ్,మాజీ ఎంపిపి కురుమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సీనియర్ నాయకులు గంధం రాజశేఖర్,రాములు యాదవ్, జిల్లా టిఎంఆర్ జనరల్ సెక్రటరీ శివకుమార్,డైరెక్టర్ రామన్ గౌడ్,ఆంజనేయులు, మోతి రాములు, శివసాయి, డి వెంకటేష్, యూత్ జనరల్ సెక్రటరీ సూగూర్ శివ, మండల యూత్ అధ్యక్షులు రాజేష్,గోవింద్,శివ, వినయ్, మరియు కొత్త సూగూర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.







## వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 2) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల ఏడో తారీఖు రోజున హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులో లక్ష డప్పుల మహా ప్రదర్శన సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ గార్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పులు మహా ప్రదర్శన కోసం మాట్ల వెంకటేశ్వర్లు మాదిగ ఎక్స్ ఎంపిటిసి తన వంతుగా తన సొంత డబ్బులతో ఇరవై డప్పులను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి శనగరపు రవీందర్ మాదిగ,ఇసంపెల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, నద్దునూరి ప్రసాద్ మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఇసంపల్లి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లా వెంకటేశ్వర్లు, మాట్లారమేష్ పుల్ల శోభన్ పుల్ల వినోద్ పుల్ల శ్రీను మాట్లా ఐలయ్య పుల్ల రామస్వామి దాసరి రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం 'అఖిలాండేశ్వరి-కైలాశ్'కళ్యాణం....



**- హాజరైన ఎంపి రవిచంద్ర,ఎమ్మెల్యే ప్రభృతులు..**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 2:మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన వద్దిరాజు పెద్ద వెంకన్న-పద్మావతి దంపతుల కూతురు అఖిలాండేశ్వరి కళ్యాణం కైలాశ్ తో జిల్లా కేంద్రం మానుకోట పి.ఎస్.ఆర్ గార్డెన్ లో ఆదివారం కన్నుల పండువగా ఘనంగా జరిగింది. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు,ఎమ్మెల్యే డా.మురళి నాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వద్దిరాజు కిషన్-సోదరులు దంపతులు,మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్,కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,వద్దిరాజు సోదరుల కుటుంబ సభ్యులు బంధువులు వివిధ పార్టీల నాయకులు ప్రభృతులు హాజరై వధూవరులను శతమానంభవతి అంటూ ఆశీర్వదించారు.

# యధావిధిగా గ్రీవెన్స్ డే నిర్వహించబడును




కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక )ఫిబ్రవరి 03వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# దేశా బడ్జెట్ కాదది కార్పొరేట్ అనుకూల బడ్జెట్



సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ,కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక )2025 - 26 కేంద్ర బడ్జెట్ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ గా రూపొందించింది అని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా తెలిపారు. ఈరోజు కొత్తగూడెం పట్టణంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో పాల్గొన్ని మాట్లాడ రాజకీయ లబ్ధి ద్యేయంగా, కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా రూపొందించిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. బిజెపి అనుకూలిత రాష్ట్రాలకు కొంత బడ్జెట్‌ను కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి ఒక పైసా కూడా కేటాయించకుండా వివక్షత చూపడం అనేది కేవలం రాజకీయ లబ్ధే తప్ప మరొటి కాదు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఈ దేశంలో రైతాంగానికి, కార్మిక వర్గానికి ఈ బడ్జెట్ తో ఎలాంటి ఉపయోగం లేదు. ప్రజా సమస్యల పరిష్కార ఊసే ఈ బడ్జెట్లో లేదు. ప్రభుత్వం మీద వస్తున్న వ్యతిరేకతను పోగొట్టుకునేందుకు మధ్యతరగతి కుటుంబాలను దగ్గర చేసుకునేందుకు టాక్స్ తగ్గింపు పేరుతో బడ్జెట్ రూపంలో బిజెపి ముందుకు వచ్చింది. దేశంలో కార్పొరేట్ అనుకూల వ్యవస్థను నిర్మించేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ బడ్జెట్ ని ఆమోదించారు. ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఉపయోగం లేని ఈ బడ్జెట్ ని ప్రజలు విస్మరించాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఉప్పరబోయిన రాంముర్తి, బాణోత్ రాంసింగ్, కందగట్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.



రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాలకొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని లిరాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్. కొత్వాల శ్రీనివాసరావు. అన్నారు.శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు.కొత్వాల. స్పందిస్తూ.తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం, చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు,అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం పెడచెవిన,పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా,కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, బిజెపి కి తగిన బుద్ధిచెప్తారని..కొత్వాల అన్నారు.

# హలో మాదిగ ,చలో హైదరాబాద్..





**-పద్మశ్రీ కి పాలాభిషేకం.**
**-సుజాతనగర్ మండలంలో కార్యక్రమాన్ని నిర్వహించిన మాదిగ ఐక్యవేదిక నాయకులు.**

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని హరిజనవాడలో.ఇటీవల పద్మశ్రీ పురస్కారాన్ని సొంతం చేసుకున్న సామాజిక ఉద్యమ నాయకులు ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ,ఆరోగ్యశ్రీ ,రేషన్ బియ్యం పెన్షన్ల సాధన కోసం అచంచలమైన ఉద్యమాలు సాగించిన మాన్యశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి ఆదివారం నాడు సుజాతనగర్ మండలం హరిజనవాడ గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు "ఈ కార్యక్రమం మాదిగ ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ గారి అధ్యక్షతన జరిగింది "కార్యక్రమంలో పాల్గొన్న, నాయకులు మాట్లాడుతూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ రావడం జాతి ప్రజలందరికీ ఎంతో గర్వకారణమని ,మాదిగ పేరు చెప్పుకుంటే అవమానం అనే స్థితి నుంచి నేను మాదిగ అని చెప్పుకునే స్థాయికి తీసుకువచ్చిన నాయకుడు మంద కృష్ణ అని ,వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న కృష్ణన్న త్యాగం మరువలేనిదని ,ఎలాంటి పదవులు ఆశించకుండా నిరంతరం ప్రజా ఉద్యమాలే తన ధ్యేయంగా పనిచేస్తున్నాడని ,వర్గీకరణ కోసం హైదరాబాదులో ఫిబ్రవరి 7న తలపెట్టిన హలో మాదిగ చలో హైదరాబాద్ వేల గొంతుకలతో లక్షల డబ్బులతో మహా సంస్కృతిక కార్యక్రమం జయప్రదం కోసం సుజాతనగర్ మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని , వర్గీకరణ కోసం చేస్తున్నటువంటి పోరాటం న్యాయమైన దేనని భావించి అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు లభిస్తున్నదని ,ఆ మద్దతుతోనే వర్గీకరణ అమలు జరగబోతున్నదని అన్నారు ,జాతి అభ్యున్నతి కోసం జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ బాధ్యతతో హైదరాబాద్ తరలాలని పిలుపునిచ్చారు, అనంతరం కార్యక్రమం వాల్ పోస్టర్ను రిలీజ్ చేశారు ,ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, గౌరవ సలహాదారురాలు కనుకుంట్ల నిర్మల, గ్రామ నాయకులు కత్తి యోగేష్ , సహాయ కార్యదర్శి తడికమల్ల దిలీప్, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, కాకటి బాబు ,ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు ,గంగపురి వెంకటేశ్వర్లు, గుండేటి గోపయ్య, మండల నాయకులు వేల్పుల రాజు, కత్తి నరసింహారావు, గొడ్ల శ్రీను ,కత్తి నాగరాజు, కత్తి తిరుపతిరావు ,గంగాపురి పూర్ణ ,కత్తి చిన్న వెంకులు, టేకుల శ్రీకాంత్ ,కత్తి గౌరీ శశాంక్ ,గంగపురి రోహిత్ ,కత్తి కృష్ణ, గంగాపురి జ్ఞాన దీప్, గొడ్ల కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఎన్నికల పై సానుకూలంగా రానున్న హైకోర్ట్ తీర్పు

**-గుడికందుల రమేష్, శ్రీనాథ్ చారి**




మందమర్రి టౌన్ ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)మందమర్రిలో ఎన్నికలు జరిపించాలని మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై త్వరలో సానుకూల తీర్పు వస్తుందని జేఏసీ అధ్యక్షుడు గుడికందుల రమేష్ అన్నారు. మందమర్రిలో పాత బస్టాండ్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.... ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఏర్పాటు చట్టబద్ధత కాదని అందుకే 31 సంవత్సరాలుగా మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరగడం లేదని అన్నారు.. పాలకవర్గంతోనే మందమర్రికి పట్టిన గ్రహణం వీడుతుందని ఆయన అన్నారు. . స్పష్టమైన విధానంతోనే తాము హైకోర్టులో కేసు వేసినట్లు తెలిపారు. ఎన్నికలు జరిగే వరకు జేఏసీ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు.. పాలకవర్గం లేకపోవడంతో 31 సంవత్సరాలుగా మందమర్రిలో కనీసం పౌర సేవలు సైతం అందడం లేదని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు ఎన్నికలు జరిపించడంలో విఫలమయ్యారని చెప్పారు. . ఈ సందర్భంగా జేఏసీ సభ్యుల. మూడు నెలల్లో హైకోర్టు సానుకూలమైన తీర్పు ఇస్తుందని అన్నారు. 2005 లో మందమర్రి మున్సిపాలిటీ పై ఉన్న . కేసు డిస్మిస్ అయినప్పటికీ . ఎన్నికలు ఎందుకు జరగడం లేదో తెలుసుకోవాలని అన్నారు.. ఈ ప్రాంత విముక్తి కోసం జేఏసీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు రామంచ తిరుపతి, మూసినేని అరుణ్ కుమార్,పాలమాకుల భీమ్సేన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక) నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి,నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.వసతి.గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘన విజయం పట్ల మాజీ ఎంపీ నామ హర్షం



గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వ కారణం - మాజీ ఎంపీ నామ(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 02)బీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని నామ పేర్కొన్నారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని, మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు, శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

# కేంద్ర బడ్జెట్ జిల్లాకు నిరాశే మిగిల్చింది...

**-విమానాశ్రయానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 2( తెలంగాణ పత్రిక)కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో నూతన విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని ఆరోపించారు. మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు,జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించలేదని ఆరోపించారు.విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రస్తావించకపడం తెలుగు రాష్ట్రాలను మోసం చేయడమేనని అన్నారు.కొవ్వూరు రైల్వే లైన్ కి నిధులు కేటాయించడం,ఇతర ప్రాంతాలకు కొత్త రైల్వే మార్గాల ఏర్పాటుకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంపును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.దీని వలన భద్రాచలం పినపాక నియోజకవర్గాలు ముంపుకు గురవుతాయి.ముంపు నుండి ప్రజలని కాపాడటానికి అవసరమైన బడ్జెట్,ఇతర చర్యలు గురించి ప్రస్తావన లేదని ఆరోపించారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి పట్టించుకోలేదని విమర్శించారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో విజేత రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)



జగిత్యాల ఫిబ్రవరి 2 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలోని సాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ ఫ్రాంచెస్ కు, రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)కు మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ప్రెస్ క్లబ్ 10 ఓవర్లలో 81 పరుగులు సాధించగా, రాయికల్ ఫ్రాంచెస్ 67 పరుగులు సాధించారు. 14 పరుగుల తేడాతో రాయికల్ ప్రెస్ క్లబ్ టీం క్రికెట్ విజేతగా నిలిచారు. వీరికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ట్రోఫీ తో పాటు, మెమొంటోను అందజేశారు. అనంతరం నూతన ప్రెస్ జేఏసీ కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్,సింగిడి శంకరయ్య,వెంకటరమణ, ఎనుగంటి రవి,గుర్రాల వేణు,కల్లెం శ్రీనివాస్, శ్యామ్ సుందర్, బొంగోని శ్రీనివాస్,ముజాఫర్, పాత్రికేయులుతీగుల్ల గోపి, రషీద్, సుధాకర్, జితేందర్, కృష్ణారెడ్డి, షాకీర్,రాజేష్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఫోన్ చేయండి.. ఒత్తిడి తగ్గించుకోండి

## విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు

### ఇంటర్ విద్యార్థులకు బొజ్జ సురేశ్, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సేవలు..



నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో చదివే రఘు అనే విద్యార్థి ఆరోగ్య సమస్యలతో తరచూ తరగతులకు గైర్హాజరవుతున్నాడు. మొదటి సంవత్సరంలో ఫెయిలైన రెండు సబ్జెక్టులు రాయాల్సి ఉండటం ద్వితీయ సంవత్సరం పరీక్షలు దగ్గరపడటంతో ఒత్తిడికి లోనవుతున్న విషయాన్ని గుర్తించిన అధ్యాపకులు ఉచిత కౌన్సిలింగ్ సేవలపై అవగాహన కల్పించారు. 7801078 784,8008200870 నెంబరుకు ఫోన్ చేసి ఆ విద్యార్థి విషయం చెప్పాడు. మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు అవగాహన కల్పించడంతో ఇబ్బంది. తీరి ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. ఒత్తిడి, క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థుల కోసం 24 గంటలు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. సమస్యల ను ఓపికగా వింటూ సమాదానాలి స్తారు. ఇంటర్ తోపాటు భవిష్యత్తు పరీక్షలు, లక్ష్య సాదనకు అవలంభిం చాల్సిన పద్ధతులను వివరిస్తారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలు, ఆర్యోగం సూత్రాలు, జాగ్రత్తలు, చదువు, ప్రణాళిక, ఒత్తిడి లేకుండా మార్కుల ఉత్తీర్ణత, మార్కుల సాధనకు సలహాలు ఇస్తారు. విద్యార్థుల ఉజ్వల భవితకు ఇంటర్లో పునాది పడుతుంది. పక్కా ప్రణాళికతో ఇందులో గట్టెక్క వచ్చు. ఇంటర్ వార్షిక పరీక్షలకు సమయం సమీపిస్తుండటంతో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో కొందరు ఉత్తీర్ణులవుతామో లేదో మార్కులు తక్కువ వస్తాయేమోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వారికి అండగా నిలవాలని ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షల వేళవిద్యార్థుల్లోని ఒత్తిడి తగ్గించి వారిలో మనోధైర్యాన్ని నింపేలా నిపుణులు సూచనలు అందిస్తున్నారు. పరీక్షల వేళ ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5నుంచి 25 వరకు జరగనున్నాయి.. అంతకు ముందు ఫిబ్రవరి 3నుంచి 22 వరకు ప్రయోగపరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ బోర్డుఉత్తీర్ణత శాతం పెంపునకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొం దించి ఇప్పటికేఅమలు చేస్తోంది. ప్రతి వారంపరీక్షలు నిర్వహించడం, వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తల్లి దండ్రులతోనూ సమావేశాలునిర్వహిస్తూ విద్యార్థులు అభ్యసన పెంపుపై దృష్టి సారిస్తున్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి,ఆందోళనకు గురికావద్దు. పరీక్షలపై సందేహాలుంటే అధ్యాపకులతోనివృత్తి చేసుకుంటే మంచిది. వి ద్యార్థులు ఉచిత కౌన్సిలింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మద్యం మత్తులో ఇద్దరు యువకుల వీరంగం





నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో మద్యం మత్తులో ఇద్దరు యువకుల వీరంగం నెక్కొండ మండల కేంద్రాంలో ఎస్బిఐ బ్యాంకు వద్ద జరిగింది. స్థానికుల పోలీసుల కథనం ప్రకారం నెక్కొండ మండలం లోని సాయిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ప్రయాణికులతో నెక్కొండ నుండి సూరిపల్లి వైపు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో ఉన్న ఎస్బిఐ బ్యాంకు వద్ద ద్విచక్ర వాహనంపై వేర్వేరు మండలాలకు చెందిన, ఇద్దరు యువకులు మద్యాన్ని సేవించి నెక్కొండ నుండి నర్సంపేట వైపు వెళ్తున్న క్రమంలో వారి ద్విచక్ర వాహనాన్ని ఆటో డ్రైవర్ దాటేయడంతో సహనం కోల్పోయిన సదరు యువకులు కోపోద్రిక్తులై ఆటో డ్రైవర్ పై, ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు ఓ వృద్ధుడి పై దాడి చేశారు.

ఈ నేపథ్యంలో భయాందోళనకు గురైన ఆటో డ్రైవర్ తన చరవాణి ద్వారా100 నంబర్ కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించగా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటినా ఘటన స్థలానికి చేరుకొని ఇద్దరి యువకులను అడ్డుకోగా, విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ అక్షయ్,హోమ్ గార్డు.చిమ్మనాయక్‌లపై దాడికి దిగారు. అంతే కాకుండా విధి నిర్వహణలో పోలీసుల వద్ద ఉన్న ట్యాబ్ ను లాక్కొని విధులకు ఆటంకం కలిగించిన, ఉల్లేరావు ప్రణీత్ తండ్రి ప్రభాకర్ నెక్కొండ. జెట్టి రాజు తండ్రి బుచ్చయ్య గ్రామం నాచినపల్లి మండలం దుగ్గొండి. ఇద్దరు యువకులను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా ఎక్కువ మోతాదులో మద్యాన్ని సేవించినట్లు వచ్చిందని వారిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# కుర్మాయంత్ర శంకు పూజలు జపములు ప్రారంభం

నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక): నర్సంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఆది వారం రోజు ఆలయ ప్రాంగణంలో కూర్మ యంత్ర శంకు పూజలు జపములు ప్రారంభం అయ్యాయి, అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్ కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్ సభ్యులు చింతల నిరంజన్ రామగొని సుధాకర్ వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంధ్, మెరుగు లక్ష్మణ్ బాబు పాలాయి రవి ప్రముఖులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమమును అర్చకులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు ఆదిత్యాచార్యు,లు శేషా చార్యులు వెంకట నరసింహాచార్యులు శ్రీకర్, రంగనాధ స్వామి పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా వైభవోపేతంగా జరిపించారు. తేదీ 07.2.2025 శుక్రవారం రోజున ఉదయం 11:26 నిమిషాలకు ముగ్గ పోయుట కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్టలకు ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు ముహూర్తం నిర్ణయించారు ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం పగడం బంగారం భక్తితో ఆధ్యాత్మిక భజనలు పారాయణాలు చేసి సమర్పించి భగవత్ కృపకు పాత్రులు కావాలని అధ్యక్షులు కోరుచున్నాము



# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులు..


కాశ్మీర్‌లో పెరుగుతున్న గుచ్చి మష్రూమ్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటి. ఇది చాంటెరెల్స్, యూరోపియన్ వైట్ ట్రఫుల్ లేదా యార్హా గున్‌బు ..వీటికంటే ఈ పుట్టగొడుగుల ధర వేలల్లో ఉంటుంది. అయితే ప్రపంచంలోని ఐదు అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటైన గుచ్చి భారతదేశంలోని దక్షిణ, ఉత్తర కాశ్మీర్‌లో మాత్రమే లభిస్తుంది. వీటి ప్రత్యేకత ఏంటంటే..వీటిని మానవులు ఫామ్ చేయలేరు. ఎందుకంటే అవి వాటికంతట అవే సహజసిద్ధంగా పెరుగుతుంటాయి. ఇంగ్లీషులో మోరెల్స్ అని, ఉర్దూలో గుచ్చి అని అంటారు. కొండలపై నివసించే వారు వీటిని కష్టపడి సేకరించి డబ్బు సంపాదించుకుంటున్నారు. దీన్ని ప్రకృతి యొక్క అమూల్యమైన నిధిగా అంటుంటారు. వీటిని సేకరించాలంటే ఎత్తైన కొండలు, పర్వతాలను ఎక్కాల్సి ఉంటుంది. కాగా గుచ్చి పుట్టగొడుగులు మార్చి,ఏప్రిల్ నెలల్లో ఎక్కువగా లభిస్తాయి. ఈ సమయంలో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుంది. కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉన్న చాలా అందమైన గ్రామం అరిపాల్‌లో గుచ్చి ఎక్కువగా లభిస్తుంది. ఇక్కడ వీటిని ఎండబెట్టి మార్కెట్లోకి విక్రయిస్తుంటారు. నాణ్యమైన గుచ్చి కిలో రూ.40 వేల వరకు విక్రయిస్తున్నారని తెలిస్తే ఆశ్చర్యపోతారు.చైనీస్,అరబిక్, ఇటాలియన్ వంటి అనేక రకాల వంటకాల్లో వీటిని ఉపయోగిస్తున్నప్పటికీ, కాశ్మీరీ ఆహారంలో వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. వాటిని పులావ్, కోర్మా లేదా స్టఫింగ్‌లో తయారుచేసే రుచి మరే ఇతర వంటకాల్లో చూడలేము. గుచ్చి కాశ్మీర్‌లోని ఇతర



అద్భుతమైన రుచులతో కలిపితే, పులావ్ మరింత రుచికరంగా మారుతుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇష్టమైన కూరగాయలలో ఒకటిగా చేర్చారు. ఒక ఇంటర్వ్యూలో, ప్రధాని మోదీ దాని రుచి గురించి కూడా చెప్పారు. ఇవి ప్రత్యేక సందర్భాలలో ప్రత్యేక అతిథుల కోసం మాత్రమే తయారు చేస్తారు. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా గుచ్చి మష్రూమ్ బాగా డిమాండ్ ఉంది. కాశ్మీర్‌లో లభించే ఈ పుట్టగొడుగు నేడు ప్రపంచంలోని అనేక పెద్ద రెస్టారెంట్‌ల మెనూలో చేర్చడానికి కారణం ఇదే.

# రోగ నిరోధక శక్తిని పెంచే ఫుడ్స్..

రోగ నిరోధక శక్తి గురించి ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతుంది. ఇమ్యూనిటీ ఉన్నప్పుడే జలుబు, దగ్గు, ఫీవర్ తోపాటు అనేక రోగాలను శరీరం ఎదుర్కొంటుంది. లేదంటే మనిషి వ్యాధితో మంచానికే పరిమితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అందుకే ఇమ్యూనిటీ ఇంపార్టెంట్ అని చెప్తారు నిపుణులు. రోగ నిరోధక శక్తి పెంచుకునేందుకు తీసుకోవాల్సి ఆహారం గురించి వివరిస్తున్నారు. విటమిన్ ఎ, సి, ఇ లతో కూడిన పాలకూర.. రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఫ్రీరాడికల్స్ తో పోరాడే యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంది. ఐరన్, మెగ్నీషియం మూలంగా ఉన్న ఈ ఆకు కూర.. సంపూర్ణ ఆరోగ్యానికి మద్దతిస్తుంది. బాదం విటమిన్ ఇ గొప్ప మూలం. కాగా ఆరోగ్యకరమైన ఫ్యాట్స్, ఫైబర్, ప్రోటీన్స్ కలిగి ఉంటుంది. శక్తి స్థాయిలను పెంచి ఆరోగ్య నిర్వహణకు హెల్ప్ అవుతుంది. పసుపులోని యాంటీ ఇన్ ఫ్లమెటరీ పదార్థం కర్కుమిన్ ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కలిగిన పసుపు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అల్లం యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమెటరీ లక్షణాలు కలిగి ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. వికారం తగ్గిస్తుంది. హానికారకమైన వ్యాధికారక క్రిములతో పోరాడటం, వాపును తగ్గించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ ఇమ్యునిటీ పవర్ పెంచేందుకు



ప్రసిద్ధి చెందింది. ఇది రోగ నిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. పేగు ఆరోగ్యానికితోడ్పడుతుంది. ప్రోటీన్, కాల్షియం,విటమిన్ డి మూలంగా ఉన్న ఇది పూర్తి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. విటమిన్లు ఏ, సి, ఈ.. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్ల పవర్ హౌజ్ బ్రోకలీ. రోగ నిరోధక పనితీరును మెరుగుపరుస్తుంది. డిటాక్సిఫికేషన్ కు మద్దతు ఇస్తుంది. పోషకాలు అధికంగా కలిగి పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# షుగర్ కంట్రోల్ చేస్తున్న దాల్చిన చెక్క



యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీబయాటిక్ లక్షణాలు కలిగిన దాల్చిన చెక్క బరువు తగ్గించేందుకు ఉబకాయ చికిత్సలో ఉపయోగపడింది. అయితే తాజా అధ్యయనాలు షుగర్ కంట్రోల్ చేయ దంలోకూడా కీలక పాత్ర పోషిస్తుందని తేల్చాయి. ఇంతకీ ఎలా వినియోగించబడుతుంది? ఎన్ని విధాలుగా సహాయపడుతుంది? తెలుసుకుందాం. మధుమేహం కోసం దాల్చినచెక్కను ఉపయోగించడం వల్ల కలిగే అతిపెద్దప్రయోజనాల్లో ఒకటి ఇన్సులిన్ సెన్సిటివిటీ స్థాయిలను పెంచుతుంది. ఇది మీ శరీరంలోని ఇన్సులిన్ మెరుగ్గా పనిచేసేలా కణాలకు చక్కెరను పొందడంలో మరింత సమర్థవంతంగా చేస్తుంది. మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్ నిరోధకతకు దారితీసే పరిస్థితిని మేనేజ్ చేస్తుంది. మరణాలను తగ్గించడంలో సహాయప డుతుంది. ఫైటోథెరపీ రీసెర్చ్‌లో ప్రచురించబడిన అధ్యయనం రోగులపై దాల్చిన చెక్క ప్రభావాన్ని అంచనా వేసింది. 1.5గ్రా దాల్చినచెక్క రోజుకు రెండుసార్లు మూడు నెలల పాటు తీసుకుంటే..ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుం దని తేల్చింది. భోజనం చేశాక రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దాల్చిన చెక్క దీనిని అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. తినే ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గిస్తుంది. ది అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన మరో అధ్యయనం ప్రకారం., కేవలం పాయసం తినడంతో పోలిస్తే బియ్యంతో చేసిన పరమాన్నంలో ఆరు గ్రాముల దాల్చినచెక్కను చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మధుమేహం కారణంగా గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదం ఉండొచ్చు. జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీలో ప్రచురించబడిన అధ్యయనం.. దాల్చిన చెక్క కొలెస్ట్రాల్ నిర్వహణలో సహాయపడుతుందని తెలిపింది. ఇది గుండె జబ్బులకు దారితీసే రక్తంలో ఉండే ట్రైగ్లిజరైడ్స్, మొత్తం కొలెస్ట్రాల్ సాంద్రతలను తగ్గిస్తుంది. రక్తపోటును తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం.. రోజుకు 2 గ్రాముల దాల్చిన చెక్క రెండు నెలల పాటు తీసుకుంటే సిస్టోలిక్ మరియు డయాస్టొలిక్ రక్తపోటును తగ్గిస్తుందని వివరించింది. దాల్చినచెక్క మధుమేహంతోపాటు అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అనేక శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల చికిత్సలో వినియోగించబడుతుంది. ఆర్థరైటిస్‌తో పాటు తలనొప్పి నివారణకు కూడా సహాయపడుతుంది.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే ఇవి తినాలి



మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. రక్తం నుండి టాక్సిన్స్, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయడంలో మూత్రపిండాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో, చెడు ఆహారం, జీవనశైలి కారణంగా కిడ్నీ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. చాలా మంది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, కిడ్నీ ఇన్ఫెక్షన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, సరైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ ఉదయం ఈ ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం.వీటిలో కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్లు, మినరల్స్,యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ ఉదయం పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. యాపిల్స్, బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి పండ్లను తీసుకోవడం వల్ల కిడ్నీలకు మేలు జరుగుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి మూత్రపిండాలు దెబ్బతినకుండా కాపాడతాయి. కిడ్నీ ఆరోగ్యానికి ప్రతి రోజూ ఉదయాన్నే కూరగాయల జ్యూస్ తాగడం మంచిది. మీరు ప్రతిరోజూ ఉదయం దోసకాయ, పొట్లకాయ లేదా పాలకూర జ్యూస్ త్రాగవచ్చు. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉంటుంది. ఇది మూత్రపిండాలను నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. కూరగాయల రసాలలో విటమిన్లు ఖనిజాలు కూడా ఉన్నాయి. ఇవి మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫోలిక్ యాసిడ్, యాంటీఆక్సిడెంట్లు,విటమిన్ సి వంటి పోషకాలు ఆకు కూరలలో లభిస్తాయి. మీరు మీ ఆహారంలో పాలకూర, కాలే వంటి ఆకు కూరలను చేర్చుకోవాలి. మీరు ప్రతిరోజూ ఆకు కూరలు తింటే, కిడ్నీలు పాడవకుండా కాపాడుతుంది. ఆకు కూరలు తీసుకోవడం వల్ల కిడ్నీలు డిటాక్సిఫై అవుతాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# తండాలు,గ్రామాల రోడ్లను అడ్డుకున్న కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేత ఫైర్...

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్..



నర్సంపేట ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక)కేసీఆర్ పాలనలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో మారుమూల తండా,గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగింది.సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తై కంకర పోసిన దశలో పనులు ఉన్నాయి.కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు ముందుచూపు లేకుండా,ఒక విజన్ లేకుండా పనులను రద్దు చేయటం జరిగింది.పనుల నిలుపుదలతో తండాల,గ్రామాలప్రజలుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు.కాంగ్రేస్ ప్రభుత్వ చర్యలతో 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోయి.మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవటం,మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటీవల నియోజకవర్గంలో చూసాం.ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు.అభివృద్ధి అనేది నిరంతరమైనది.రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య.పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రేస్ ప్రభుత్వం మొదలెట్టిన డ్రామాను ప్రజలు పసిగట్టారు.గ్రామాల్లో,తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు.రోడ్ల పనులు అర్ధాంతరంగా ఆపేసి, నిదులు మళ్లించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారు.గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాదానం చెప్పాలి,మీ ఈ చర్యలకు బారీ మూల్యం చెల్లించుకోకతప్పదు.గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి,టెండర్లు పూర్తి చేస్తే.కాంగ్రెస్ వచ్చినాక మూడు తట్టడు మట్టి కూడా తీయలేదు ఎందుకని సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు

# యస్.సి.వర్గీకరణపై అనుకూల ప్రకటన,బి.సి.కులగననపై కీలక ప్రకటన చేసినముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం.

## -మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ. మోదుగు జోగారావు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో యస్.సి.వర్గీకరణ,బి.సి. కులగనన పై అనుకూల కీలక ప్రకటన చేసిన,ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఫోటోకు పాలభిశేకం చేసిన మాదిగ జే.ఏ.సి.మరియు బి.సి.సంఘం నాయకులు. ఈ సందర్భంగా మోదుగు జోగారావు మాట్లాడుతూ యస్.సి.వర్గీకరణ ఈ 2024 కులగనన ఆధారం గా బి.సి.లతో పాటు,మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని, ముఖ్యమంత్రిని,తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గాన్ని కోరినారు.మాదిగలు డా.బి.ఆర్.అంబేద్కర్ వారదసులని,భారత రాజ్యంగాన్ని చెతపట్టుకొని,ఉన్నత చదువులు చదివి,సమానికి ఆదర్శంగా ఉండాలని కోరినారు.మనుధర్మం నుంచి మనకు రక్షణ కవచం భారత రాజ్యాంగ్యం మాత్రమే అని కొనియాడినారు.ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్,బి.సి.సంఘం జిల్లా నాయకులు సామంతుల నాగేశ్వరరావు,మహేష్,అభీబ్,కిరణ్,సాయి కుమార్,జే.ఏ.సి.నాయకులు కుమార్,శ్రీను,లహరి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లైట్ మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ

## -అధ్యక్షులుగా చామకూరి అంజి గౌడ్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 02 హుజూర్ నగర్ నియోజకవర్గ లైట్ మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా చామకూరి అంజి గౌడ్ తోపాటు ఉపాధ్యక్షులుగా గోకికార్ రాము, ఎస్కే ముస్తఫా, ప్రధాన కార్యద ర్శిగా నర్సింగు సైదులు, సహాయ కార్యదర్శిగా మల్లేపల్లి విజయ్, కోశాధికారిగా వేముల రాంబాబు తో పాటు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చామకూరి అంజి గౌడ్ మాట్లాడు తూ లైట్ మోటార్స్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన డ్రైవర్ల అందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డ్రైవర్ సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీకి మొండి చేయి చూపిన బడ్జెట్

## -కార్పొరేట్లకు రాయితీలు పేదలకు బారాలు మోపిన కేంద్ర బడ్జెట్ :వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం



పాలకుర్తి ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల కోట్లు, బడ్జెట్లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం ఆరోపించారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం లోని చిట్యాల ఐలమ్మ స్మారక భవన్ లో కేంద్ర ప్రభుత్వ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు, రైతాంగానికి సబ్సిడీలను తగ్గించడాని వ్యతిరేకించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపించిందని ,ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కొత విధించిందని విమర్శించారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 2.4 కోట్ల రూపాయలు మాత్రమే కేటయించిదని దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బ గా భావించ బడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశమని, తక్షణమే ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# 13నలింగమంతుల జాతర...





## -దిష్టి గంపల'క్రతవు ప్రారంభం..

(తెలంగాణపత్రిక) ఇనుగుర్తిఫిబ్రవరి 2:మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో ఈనెల 13న, యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల బోనాలు జాతర పురస్కరించుకొని గ్రామంలో దిష్టి గంపల క్రతవు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజు గొల్ల మార్గం నర్సయ్య ఇంటి నుంచి పూజారి గల్ల నర్ర ముత్తయ్య యాదవ పెద్దలు,కులస్తులు కుల యువకులు దిష్టి గంపలను అత్యంత భక్తి శ్రద్ధలతో లింగమంతుల ఆలయానికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వారం రోజులపాటు పూజాది క్రతవులు నిర్వహించి అనంతరం స్వామి వారి జాతర నిర్వహిస్తారు.కార్యక్రమంలోగొల్ల కులస్తులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం...

## -కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్ లో కుంభం పౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో.శంకర కంటి వైద్య శిబిరం సమక్షంలో, ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి పాల్గొనిప్రారంభించినారు.మీడియాతో మాట్లాడుతూ శంకరా కంటి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు, ఉచిత కంటి వైద్య సౌకర్యం కల్పించాలనే ఆలోచన చేసిన కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ అవకాశం అందరూ వినియోగించుకోవాలని కంటి ఆపరేషన్ చేసుకునే వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేసినామని, ఎవరు అధైర్య పడవదని మాట్లాడినారు,త్వరలో జిల్లాస్థాయిలో,లేదా మండల స్థాయిలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తానని, మీడియా ద్వారా మాట్లాడినారు.ఈ క్యాంపుకు వచ్చిన నాయకులకు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి పాశం సత్తిరెడ్డి కణుకల కిష్టయ్య కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర రెడ్డి, బద్దం సంజీవరెడ్డి రేసు బుచ్చిరెడ్డి జక్కా వెంకటరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఐటిపాముల రవీందర్ ఉక్కుర్తి స్వామి గరిసె రవి పబ్బు ఉపేందర్ బత్తిని సత్యనారాయణ యుగేందర్ రెడ్డి వెంకట పాపిరెడ్డి కొండూరు భాస్కర్ మామిడి సత్తిరెడ్డి కొండూరు సాయి పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ బొడిగె నరసింహ బండి రవి కనకాచారి యూత్ కమిటీ సభ్యులు వైద్య సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు, చికిత్స కోసం వచ్చిన వారి కోసం భోజన సౌకర్యం ఏర్పాటు చేసినారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

## -విద్యారంగానికి చాలీచాలని బడ్జెట్
## -విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేటువంటి బడ్జెట్
## -ప్రైవేటీకరణ, కార్పోరేటికరణకు బాటలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం
## -ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బడ్జెట్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ.... విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందని అన్నారు. గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% పెరిగింది. అనగా 1.2467.39 కోట్ల నుండి 1.25000 కోట్లకు నిధులు పెరిగాయి. పెరిగినటువంటి ఈ నిధులు ప్రస్తుతం ఏమాత్రం ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి సరిపడవు. ఉన్నత విద్య కోసం 2025-2026 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం ఐదు శాతం పెరుగుదలను చూపుతాయి. కానీ ఇది 5.22% ద్రవయోల్బణం రేటుకు లెక్కించినప్పుడు ఇటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి ఈ సంవత్సరం బడ్జెట్లో ఉన్నత విద్య వాటా 1%శాతం కంటే తక్కువగా ఉంది. కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి. ఎన్ ఈ పి తో ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యల్లో వేగవంతం చేస్తుంది. ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది. అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకు నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్సిటీ కి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటు లేదు. రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్యా కేంద్రీకరణ కోసం, కార్పొరేటీకరణ కోసం పూనుకుంటుందన్నారు. విద్యారంగం పట్ల కేంద్ర నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దశలవారి పోరాటం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలు





నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 2 :-రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలను ఆదివారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలలో సూర్యాపేట జిల్లా జట్టుకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు నూకల సందీప్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ ఆసోసియేషన్ మండల కార్యదర్శి పంగ సైదులు, శెట్టి రామచంద్రరావు, నామ నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ కార్తయ్య, గజ్జల కోటేశ్వరరావు, ఇంజమూరి శ్రీకాంత్,ఎండి కలీం తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన జిల్లా కబడ్డీ జట్టురాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికైనట్లు అడహాక్ కమిటీ చైర్మన్, కన్వీనర్ ఆర్. భూలోకరావు, జి.కార్తయ్య, తెలిపారు. ఈనెల 4 నుండి 7వ తారీకు వరకు జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులుబి. సతీష్, ఎస్. అనిల్, కె.సాయి, ఏ.నవీన్, బి. శ్రీకాంత్, బి.జానకి రాములు, బి.సైదులు, పి.కార్తీక్, టి. వినోద్, ఎం.జానీ, బి.మాధవరెడ్డి, కె.వీరస్వామి ఎంపికయ్యారు. ఈ క్రీడలకు కోచ్ సిహెచ్ వినయ్, మేనేజర్ గా కర్ణాకర్ వ్యవహరించారు.

# మహమ్మద్ అమిద్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుమారులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2): ఖమ్మం నగరం ఖమ్మం వాస్తవ్యులు మహమ్మద్ అమిద్ జయంతి సందర్భంగా అన్న క్యాంటీన్ నందు సుమారు 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి కుమారులు మహమ్మద్ సమీ, షారుక్ అర్పత్, తన తండ్రి జయంతిని పురస్కరించుకొని తన తండ్రి జ్ఞాపకార్థం వారి యొక్క ప్రేమ అభిమానాలు అన్నా క్యాంటీన్ సభ్యులతో పంచుకున్నారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది పలు రకాలైనటువంటి మంచి కార్యాల్లో ఇది కూడా ఒక గొప్ప కార్యం అని పలువురు అభినందించడం జరిగింది.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం..

### -గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి అన్నారు చాలా సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ అభివృద్ధిలో ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఒకప్పుడు మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేట నేడు కనీస వసతులు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నరు చిన్న చిన్న సమస్యలు మాత్రమే కొంతవరకు పరిష్కారం అవుతున్నవి కానీ పెద్ద పనులు మాత్రం ఆగిపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా గ్రామ అభివృద్ధి కమిటీలో రాజకీయాలకు అతీతంగా అన్ని కుల సంఘాలు భాగస్వాములు అవుతూ మన గ్రామ అభివృద్ధి సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాగిశెట్టి నారాయణ చేపూరి ప్రభాకర్ ఇరిగి పరశురాములు బాగయ్య గారి శంకర్ గౌడ్ అక్క పెల్లి నర్సింలు కోటలింగం దోసల ఉపేంద్ర తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# కుకునూరుపల్లి తహసీల్దార్ సుజాతకు ఘనసన్మానం



బీజేపీ మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానంకుకునూరుపల్లి, ఫిబ్రవరి 02,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల నూతన తహసీల్దార్ గా పదవి బాధ్యతలు తీసుకున్న సుజాతను కుకునూరుపల్లి మండల బీజేపీ నాయకులు కుకునూరుపల్లి బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్ కు శుభాకాంక్షలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి దాసరి స్వామీ, నాగరాజు, ఉపాధ్యక్షులు సున్నం అశోక్, బోనాల రాజు, కూరెళ్ళ నాగేందర్, మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..





### -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

జగిత్యాల ఫిబ్రవరి 2 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలోనిసాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 ముగింపు కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఫైనల్ మ్యాచ్ ఎద్దండి దివాకర్, కాటిపల్లి రాంరెడ్డి మధ్య ఉత్కంఠంగా జరిగిన పోటీలో కాటిపేల్లి రాంరెడ్డి టీం ఘనవిజయం సాధించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,యువత వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మొగ్గుచూపాలని అన్నారు. క్రికెట్ జట్టు యజమానులు ఎద్దండి దివాకర్, మ్యాకల రమేష్, ఎలిగేటి అనిల్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,కాటిపెల్లి రామ్ రెడ్డి, కల్లెడ ధర్మపురి, బత్తిని నాగరాజు, మోర రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని భూమయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా మాదిరిగా కూలీ భీమా ప్రవేశపెట్టాలి

### -డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక): ఉపాధి హమీ కూలీలకు భూమి కలిగిన వ్యవసాయ దారులకు ఇచ్చే రైతు భీమాలాగా ఉపాధి కూలీకి వెళ్ళేవారికి కూలీ భీమా ప్రవేశపెట్టాలని గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో ఉపాధి హమీ కూలీల దినోత్సవం సందర్భంగా ఉపాధి హమీ కూలీల దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణుతో కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 740 జిల్లాలలో 7,86,927 గ్రామాలలో 14.55 కోట్ల ఉపాధి హమీ జాబ్ కార్డు కలిగిన కుటుంబాలుంటే పనికి వెళ్ళేవారికి సంఖ్యపరంగా చూసుకుంటే 3లక్షల కోట్లు అవసరముంటే 2024-25 బడ్జెట్ లో కేటాయించిన మాదిరిగానే 2025-26 బడ్జెట్ లో 86 కోట్లు మించిపెంచకపోవటడం పట్ల కూలీల పట్ల కేంద్రం సంవత్సరానికింత అన్యాయం చేస్తు, సంవత్సరానికి ప్రతి కూలీ కుటుంబానికి 100 రోజుల పనిదినాలకు గాను కేవలం 41 రోజులు మాత్రమే పనికల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.07 లక్షల జాబ్ కార్డులుంటే 1.10 కోట్ల ఉపాధి కూలీలకు కేంద్రం 9800 కోట్లు అవసరముంటే కేవలం 4,416 కోట్లు మాత్రమే కేటాయించి కూలీలను ఉపాధి హమీ పనుల నుండి దూరంచేస్తున్నరన్నారు. జిల్లాలో 1,99,540 జాబ్ కార్డుదారులుంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ అత్మీయ భరోసాలో 20 రోజులు పనిచేసిన కుటుంబాలకు మత్రమే భరోసా ఇస్తామనే నిబంధన వలన 75,187 కుటుంబాలు మత్రమే అర్హత సాదించే అవకాశముందన్నారు. కూలీలకు ప్రస్తుతం అమలుచేస్తున్న రెండు లక్షల ప్రమాద భీమాను పది లక్షలకు పెంచాలని, ఉపాధి హమీ కూలీకి 600 ఇవ్వాలని, పని కల్పించలేని పరిస్థితిలో కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఉపాధి హమీకార్డులను తొలగించకుండా ఉపాధి హమీని హక్కుగా అమలు చేసి కూలీ పనిదినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ డివిజన్ కార్యదర్శి మాసన్ పల్లి మైసయ్య, మండల సహాయ కార్యదర్శి జితేందర్ ఉపాధి హమీ కూలీలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాయిని సందీప్ కు ఘనసన్మానం



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 డీ ఎంపవర్ రీజియన్ 4 సమావేశం ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక, హిందత్వానికి సంబంధించి చేస్తున్న సేవను (గత 10 సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంతంలో సామాజిక, హిందుత్వాన్ని ప్రభావితం చేసేలా కార్యక్రమాలు) గుర్తించిన, లయన్స్ క్లబ్-గజ్వేల్ వారు లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశంలో నాయిని సందీప్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని సందీప్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తనను సన్మానించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. లయన్స్ క్లబ్ గజ్వేల్ సభ్యులకు ముఖ్యంగా గోలి సంతోష్, స్టార్ హెల్త్ రాధాకృష్ణ, ఎల్లం రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# గజ్వేల్ డిగ్రీ కళాశాలలో ఈనెల 5న జాబ్ మేళా



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జాబ్ మేళాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నికత్ అంజుమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సదాశివపేట కి చెందిన ఎవరెస్టు ఆర్గానిక్స లిమిటెడ్ సంస్థ వారు పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు. వారి సంస్థలో ట్రైనీ తదితర ఉద్యోగాలకు ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ డిగ్రీ ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్, రెజ్యూమ్ (బయోడేటా) లతో కళాశాలలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని నికత్ అంజుమ్ కోరారు. పూర్తి వివరాల కోసం 93815 57831 సెల్ నెంబర్లో సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

# కెసిఆర్ క్షేమం కోరుతూ సైకిల్ యాత్ర...



పిడిశెట్టి రాజునంగునూరు, ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక): బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ క్షేమం కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వరకు కేసీఆర్ భక్తుడు పిడిశెట్టి రాజు సైకిల్ యాత్రను చేపట్టారు. కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి, పిడిశెట్టి రాజు ఆదివారం కోనాయిపల్లి లో తన సైకిల్ యాత్రను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, భారత రాష్ట్ర సమితి వ్యవస్థపాక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టినరోజు ఈనెల 17 ను పురస్కరించుకొని వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ ఈ సైకిల్ యాత్రను ప్రారంభించినట్లు పిడిశెట్టి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అపర భగీరథుడు జననేత కేసీఆర్ పుట్టినరోజు గత పదేళ్లుగా హుస్నాబాద్ నుండి కొండగట్టు, వేములవాడ, యాదగిరిగుట్ట వరకు సైకిల్ యాత్ర చేశానని అన్నారు. మూడేళ్లుగా ఇక్కడి నుండి తిరుపతి వరకు సైకిల్ యాత్ర చేస్తున్నానని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కొనాయిపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అరకొండ వెంకటేశ్, పెద్ది శ్రీకాంత్ రెడ్డి, చాడకొండ ప్రభాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, గూడెపు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య...



కొముర౦భీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 02,తెలంగాణ పత్రిక పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన లింగాపూర్ మండలంలోని వంజారిగూడ గ్రామంలో చోటుచేసుకున్నది. లింగాపూర్ ఎస్సై గంగన్న తెలిపిన వివరాల ప్రకారం వంజారిగూడ గ్రామానికి చెందిన అవినాష్ (19) అనే యువకుడు రెండు సంవత్సరాల నుంచి చదువు మానేసి ఇంట్లోనే ఉన్నాడు. తండ్రి హనుమంతు ఏదైనా పని చేసుకోవాలని మందలించడంతో అమ్మ నాన్న ఇంట్లో లేని సమయంలో జనవరి 31వ తేదీన ఇంట్లోనే ఉన్న గుర్తుతెలియని పురుగుల మందు తాగిందని గమనించిన సోదరుడు కుటుంబసభ్యులు జైనూర్ ఆస్పత్రికి తరలించారు అక్కడ పరిస్థితి విషమించడంతో ఆదిలాబాద్ లోని ప్రభుత్వ ప్రధాన రిమ్స్ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ ఆదివారము ఉదయం 11 గంటలకు మృతి చెందాడని తెలిపారు ,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు,

# అధికారులే టార్గెట్గా లక్షలు వసూలు చేస్తున్న నకిలీ క్రైమ్ మిర్రర్ విలేకరుల అరెస్ట్

### -మూడు సెల్ ఫోన్లు,లాప్టాప్ స్వాధీనం
### -వీర గాధ....టైటిల్ తో సిఐని బెదిరింపులు
### -ఇద్దరు నిందితులు అరెస్ట్ మరొకరు పరారీలో
### - వివరాలు వెల్లడించిన డిఎస్పి కే.రాజశేఖర్ రాజు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 02: జిల్లాలో అధికారులను టార్గెట్ చేసి బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ లను అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. గత కొద్ది నెలలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోనకిలి విలేఖరుల ముసుగులో గుర్తింపు లేని క్రైమ్ మిర్రర్ (డిజిటల్ పెపర్) అంటూ ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నవంటి ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసు,పరారీలో మరొక ప్రధాన నిందితుడు.వీరి వద్ద నుండి ఒక లాప్ టాప్, బాధితుల ద్వారా అమౌంట్ పంపించుకున్న3 సెల్ ఫోన్ లు స్వాధీనం."వీరగాథ" అనే పేరుతో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఏటువంటి ఆధారాలు లేకున్నా క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్ లో అసత్య ప్రచారాలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీరి బాధ తట్టుకోలేక సి.ఐ తీవ్ర మనస్తాపానికి చెంది సదరు క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) యాజమాన్యం అంజి, రఘు,ఆనంద్ లను సంప్రదించగా నేరస్తులు మొదటగా 5 లక్షలు ఇస్తే తన గురించి ప్రచారం చేయమని డిమాండు చేసినారని, ఆ తర్వాత చివరగా 2 లక్షల రూపాయలు ఇస్తే ఎలాంటి తప్పుడు వార్తలు రాయము అని చెప్పగా, సిఐ అంత డబ్బు ఇవ్వలేను, తాను ఏ తప్పు చేయలేదు అని చెప్పి డబ్బు నిరాకరించారు.కానీ క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) వాళ్ళు వ్రాసిన నిరాధార వార్తలకి సి.ఐ, కుటుంబసభ్యులు క్రుంగిపోతుండడంతో,ఈ విషయం తెలుసుకున్న సిఐ స్నేహితుడు 2025 జనవరి 24వ తేదీన రోజున క్రైయిమిరర్ రిపోర్టర్ అంజి ని తన స్నేహితుడు ఇంటికి రమ్మనగా ఆనంద్, రఘులకి విషయం చెప్పిన అంజి, సిఐ స్నేహితుడి దగ్గరికి వచ్చి బేరమాడిన తరువాత చివరగా 1,10,000 /- లను అంజి తీసుకున్నాడు.ఇందుకు సంబంధించి ఆడియో వీడియో ఆధారాలు కలవు. ఇందులో అంజి 10 వేల రూపాయల తన వద్ద ఉంచుకొని, మర్రిగూడ మండలాన్ని చెందిన క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) రఘు కి జనవరి 24వ తేదీన వేములపల్లి లో %=ం%.1,00,000 /- ఇవ్వడం జరిగింది. ఇందులో %=ం%.85,000 /- రఘు నల్లగొండ నుండి ఏటీఎం డిపాజిట్ మిషన్ ద్వారా తన అక్కౌంట్ లో వేసుకొని ఆనంద్ కు పంపడం జరిగినది.ఇందుకు సంబంధించి రఘు ఫోన్ లో ఆధారాలు కలవు.కానీ సదరు క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) మరలా డబ్బులు కావాలని లేకపోతే క్రైమ్ మిర్రర్ పేపర్ లో సిఐ వ్యక్తిగత విషయాలు వ్రాస్తానని భేదిరిస్తున్నాడని తెలిసి మిర్యాలగూడ టూ టౌన్ పియస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయినది.కాగా మిర్యాలగూడ రూరల్ సి.ఐ వీరబాబు పై క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) లో వచ్చిన అవినీతి ఆరోపణల పై జరిగిన విచారణ క్రమం లో నిందితులు తమ వైపునుండి ఎటువంటి ఆధారాలు అందించలేక పోయినారు. పై విషయం సోషల్ మీడియా లో వైరల్ కాగా అనేక మంది క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) బాడితులు జిల్లాలో వేరువేరు ప్రాంతాలలో ఫిర్యాదు చేయడం జరిగినది.అందులో ముఖ్యంగా నాగార్జున సాగర్ లో అటవీశాఖ అధికారిగా పని చేస్తున్న వ్యక్తి వద్ద పైన తెల్పిన నేరస్తులు గతంలో అతను మునుగోడు రేంజ్ మర్రిగూడ సెక్షన్ లో పని చేస్తున్న రోజులలో తన పైన కూడా లేనిపోని కథనాలు రాస్తామని బ్లాక్ మెయిల్ చేసి వాట్సాప్ కాల్స్ లో మాట్లాడి బెదిరించి 50 వేల రూపాయలు పొన్ పే ద్వారా వసూలు చేయడం జరిగింది. ప్రస్తుతం టివి లో వస్తున్న కథనాలను చూసి బాధితుడు పిర్యాదు చేయగా సాగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది.అలాగే గత సంవత్సరం ఆగష్టు నెలలో సూర్యపేట అసిస్టెంట్ స్తాటికల్ ఆఫీసర్ (హెల్త్ డిపార్ట్మెంట్) గా పని చేస్తున్న అధికారి వద్ద ఈ నేరస్తులు గతంలో నల్గొండ డిఎంహెచ్వో లో పని చేస్తున్న రోజులలో తన పైన కూడా లేనిపోని కథనాలు రాస్తామని బ్లాక్ మెయిల్ చేసి వాట్సప్ కాల్స్ లో మాట్లాడి బెదిరించి 50 వేల రూపాయలు పొన్ పే ద్వారా పంపించుకోవడం జరిగిందని ప్రసుత్త%శీ% టివి లో వస్తున్న కథనాలను చూసి బాధితుడు పిర్యాదు చేయగా నల్గొండ వన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.నిందితుల వివరాలు:-ఆనంద్ కుమార్, బ్యూరో ఎడిటర్, క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్) ( పరారీ).తుప్పరి రఘు(29) వృత్తి:క్రైమ్ మిర్రర్ (డిజిటల్ పేపర్) స్టాఫ్ఫర్,వట్టిపల్లి గ్రామం,మర్రిగూడ మండలం.పేరబోయిన ఆంజనేయులు (34) తండ్రి జానకి రాములు,కులం:ముదిరాజ్,నివాసం: పాములపాడు గ్రామం, మాడ్గులపల్లి మండలం.గత నెల రోజులుగా క్రైమ్ మిర్రర్(డిజిటల్ పేపర్).ఇట్టి అక్రమ వసూళ్లకు సంబందింది బాడితులకి నిందితులకు మధ్య జరిగిన ఫోన్ పే లావాదేవీల ఆధారాలు నిందితుల ఫోన్ లో కలవు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పూర్తి స్థాయి విచారణ చేపట్టి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు.వారి వెంట సీఐ పి.నాగార్జున, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి,ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక):ఆదివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో 1988 - 1990 బ్యాచ్ ల పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్య నేర్పి, తమ ఎదుగుదలకు కారకులైన గురువులకు పాదాభివందనం చేసి శాలువాలతో మెమెంటు లతో ఘనంగా సన్మానం చేశారు. .35 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి మిత్రులను కలుసుకొని వారి బాల్య స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ పలకరింపులతో రోజంతా గడిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోతుగంటి నరసయ్య మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జీవితంలో సంపాదన ఒకటే కాదు ఆపదలో ఉన్న వారికి నిస్సహాయులకు, ముఖ్యంగా పుట్టిన ఊరుకు, స్నేహితులకు, చదివిన పాఠశాలకు ఎంతో కొంత సేవ చేయాలని అన్నారు. పాఠశాలకు సుమారు 53 వేల్యం , కంటమయ్య, బద్రుద్దీన్ ,పిఇటి తిరుమలయ్య, విద్యార్థులు బిక్షపతి, పూజరి రమాకాంత్ , గందె రమేష్, యాదగిరి, ఏకాంబరం, ఐలయ్య, ఇందిర, స్వాతి, సదాలక్ష్మి, ఉమారాణి, లీలావతి, యాకలక్ష్మి ,రజిత సోమ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే బాగుండదు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్యలి**

**-కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ**

**-అధ్యక్షులు వాసం శ్రీకాంత్**



తెలంగాణ పత్రిక:ఫిబ్రవరి. 2:ఆళ్లపల్లి మండలం: ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య,కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్,మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తన ఉనికిని కాపాడుకోవడం కొరకు మండలంలో పర్యటిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ లపై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తూ ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు అది సరైనది కాదు గత అధికారంలో 10 సంవత్సరాలలో దళితులకు మూడు ఎకరాల భూమి అని చెప్పి అర్హులైన వారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలపై లక్షల కోట్లు అప్పులు చేసి గత మంత్రులు ఎమ్మెల్యేలు పంచుకున్నారు చేసిన అప్పులన్నీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంపై భారం పడటంతో ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైన ఒక్కొక్కహామీని అమలు చేస్తూ వస్తున్నారు పథకాలను గ్రామ సభలు నిర్వహించి ప్రజల మధ్య లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే ఓర్వలేక అమలు చేస్తున్న ప్రతి ఒక్కపథకం నిరుపేదలకు చేరితే బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతాము అని ఆ పార్టీ నాయకులు భావించి మాట్లాడుతున్నారు అదేవిధంగా గతంలోనే బట్టుపల్లి నుండి మామకన్ను వరకు రోడ్డు మరియు బిర్జీలకు పాయం వెంకటేశ్వర్లు తీసుకొచ్చిన రోడ్లు బ్రిడ్జిల నిధులను గతంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న రేగా కాంతారావు విస్మరించి పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేయడంతో నిధులు వెనక్కి వెళ్లడం జరిగింది ఈ విషయమై మరల పాయం వెంకటేశ్వర్లు మళ్లీ ప్రణాళికలు సిద్ధం చేసి ఆ శాఖ మంత్రి కి మరియు ముఖ్యమంత్రి కి అందించడం జరిగింది త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది ఈ విషయంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిపై ఈడి దాడులు జరగడం పై బిఆర్ఎస్ నాయకులే డబ్బులు లెక్కించే మిషన్లు వారే పంపించినట్లు మాట్లాడడం ఈ నెలలో ఇదే పెద్ద జోక్ అని ప్రజలు అనుకుంటున్నారు గత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనన్న కృపాసిటీ తెలియక అనవసరంగా మాట్లాడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూద్దామంటే కూడా కనపడట్లేదు గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ నాయకులు చేసిన వికృత శాస్టలు దందాలు నాలుగు గోడల మధ్య సంక్షేమ పథకాలను అమ్ముకోవడం అది కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకే ఎవరు ముందు డబ్బులు ఇస్తే వారికి అమ్ముకోవడం ప్రజల అందరికీ తెలుసు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అలాంటి బ్యారసారాలు ఉండవు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ తరుణంలో ఇకనైనా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,పై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పై అనవసరంగా తెలిసి తెలియక మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు ఎమ్మెల్యే ఎలక్షన్ తర్వాత బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మీ నాయకుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని హెచ్చరిస్తూ నిన్న రేగా కాంతారావు ఆళ్లపల్లి మండల కేంద్రంలో మాట్లాడిన మాటలను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జి సదానంద చారి,పి భరత్,బూర్ణ రవి,జి భాస్కర్, మహమ్మద్ హతహర్,ఎస్కేపర్విన్,కే సునీత,కే.వీరభద్రాచారి,ఎం.శేఖర్, సిహెచ్ బాలకృష్ణ,నరేష్,కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు వాసం శ్రీనాథ్,ఎం కుమారి,ఎం ముత్తిలింగం ఏం శేఖర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మన భీమ్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ ముఖీమ్.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 02)సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ మరియు శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మనభీమ్ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఏ ముఖీమ్, మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, సిందోల్ వినోద్ కుమార్ మన భీమ్ ఫౌండేషన్ సదాశివపేట అధ్యక్షులు పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన భీమ్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీమ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో సస్యశ్యామలంగా ని ప్రజలందరూఆయురారోగ్యాలుకలిగిఉండాలనిఆదేవునిప్రార్థించడం



జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మన భీమ్ ఫౌండేషన్ సభ్యులు మునిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న వెంకటరావుపేట శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానము



మల్లాపూర్ ఫిబ్రవరి 2 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో తేదీ 05-02-2025 బుధవారం రోజున ప్రతిష్ఠామూర్తుల శోభయాత్ర, సాయంత్రం స్వస్తి పుణ్య వాహనం అఖండ దీపారాధన, రక్షాబంధనం, మృత్యుం గ్రహణం, అంకురారోహణం మరియు 06-02- 2025 గురువారం రోజున స్థాపితా దేవతార్చన అగ్ని ప్రతిష్ట స్థాపిత దేవత హెూమం, క్షీరాది వాసా హెూమం, ద్వాదశ కలస స్వభాను జలదీవాస హెూమం అదేవిధంగా 07-02-2025 శు క్రవారం రోజున తాపితా దేవత అర్చన నిత్య హెూమం ప్రాణ ప్రతిష్ట ఉదయం 9 గంటల 6 నిమిషాలకు రోహిణి నక్షత్ర మీన లగ్న సుముహూర్తాన యంత్రామూర్తుల ప్రతిష్ట జరుగును. అదేవిధంగా 12.2.2025 మాఘ పౌర్ణమి బుధవారము స్వామివారి కల్యాణము మరియు ఉదయం 10 గంటలకు అన్నదాన ప్రసాదన్న వితరణ ఉంటాయని దేవాలయ కమిటీ చైర్మన్ తోట తిరుపతి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరే పెద్దిరెడ్డి కోశాధికారి మ్యాదరపు మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వీరి వెంట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం..

నంగునూరు, ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సి పూర్తిచేసిన విద్యార్థులు కలుసుకొని తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. క్షేమ సమాచారాలను కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు చెప్పిన ప్రస్తుత కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శోభారాణి, దుర్గయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కొండపాక మండల విద్యాధికారి



శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ చదివిన పాఠశాలలను గుర్తుంచుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశం..

**-లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం**

**- తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి**

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ సమావేశం ఏర్పాటు చేశారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం చేశారు. అలాగే వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్సి రాజమౌళి, డిస్టిక్ 320 డీ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ, లయన్ గోలి సంతోష్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్



చైర్మన్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ సమావేశం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, పుర ప్రముఖులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక):మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రవిగౌడ్, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సమీర్ ఇర్షద్, మైనంపల్లి టీం ఆర్గనైజేషన్ అధ్యక్షులు బురుజు కింది ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ములుగు మండల మాజీ అధ్యక్షులు నదీమ్ తదితరులు ఉన్నారు.



# హై స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో రన్నర్పుగా నిలిచిన గ్రేసీ లిటిల్ హార్ట్స్ స్కూల్ ..

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)మందమర్రి సింగరేణి హై స్కూల్ లో నిర్వహించిన హై స్కూల్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్స్ లో 16 టైమ్స్ (స్కూల్) పాల్గొన్నారు పిల్లల మనోధర్యాన్ని పెంచే ఆటలు పెట్టి మంచి ప్రోత్సాహాన్ని నిపిన నజీర్ డీజే నిర్వహించిన టోర్నీలో వరుసగా 4 ఆటలు ఆడి 4:స్కూల్లను ఓడించి చివరగా రన్నర్ గా నిలిచిన గ్రేస్ లిటిల్ హార్ట్స్ స్కూల్, పిల్లలకు వెన్నటి ఉండి మనోదర్యాన్ని నింపి స్కూల్ టీచర్స్, ప్రధాన ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్, స్కూల్ పిల్లలను అభినందించారు



# క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందిస్తాయి

**- షీ టీం ఇన్స్పెక్టర్ కే.కరుణాకర్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 02:యూత్ ఫర్ సేవ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఎస్పీ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా కోటా కరుణాకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షీ టీమ్ %ఙ% ఉమెన్ పి.ఎస్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం,ఆరోగ్య దృఢత్వానికి ఎంతో దోహదపడ తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మిషన్ పరివర్తన కార్యక్రమంలో




భాగంగా డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ర్యాగింగ్ పై సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

# అనుమానాస్పద స్థితిలో యువ రైతు మృతి...

బోయినపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన రేండ్ల బాబు,అలియాస్ రేండ్ల రెడ్డి(38) అనే యువకుడు శనివారం పొలంలో అను మానాస్పద స్థితిలో మృతి చెందినట్లు భార్య సాత్విక, ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. బాబన్న శనివారం ఉదయం పొలం వద్దకు వెళ్లాడు. అయితే పొలంలోని బురదలో పడిపోయి ప్రాణాలు కోల్పోయాడు . మృతునికి భార్య సాత్విక, కుమారుడు అభిరామ్(8) ఉన్నారు. తన భర్త బాబన్న మృతిపై అనుమానం ఉందని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

